వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 13, అక్టోబర్ 2025 | 16 పేజీలు



## ఆర్టిసి నూతన ఎం.డి నాగిరెడ్డికి ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ అధికారులు

15వ పేజీలో...

# ముఖ్యమంత్రి కొండంత అండ!

### రేవంత్ రెడ్డి ఆశీస్సులతో తూర్పు అభివృద్ధి దిశగా ఆశలు

- అధికారంలో చేతిలో ఉన్నా తూర్పు అభివృద్ధి నత్తనడక
- అభివృద్ధికి పనులు శంకుస్థాపనలు ఫైళ్లకు మాత్రమే పరిమితం
- పార్టీ ఏదైనా నిలబెట్టి విజయాన్ని అందించిన తూర్పు ప్రజలు
- మంత్రి మండలిలో సురేఖమ్మకు కీలక పాత్ర
- అచ్చిరాని ఖయ్యాలతో అగ్గిపెట్టెలో తూర్పు రాజకీయాలు
- స్వపక్షం, విపక్షం తేడా లేకుండా విరుచుకు పడుతున్న నేతలు
- సమ్మక్క సారలమ్మ టెండర్లపై హస్తినకు పంచాయితీ

వరంగల్ బ్యూరో ప్రభాతవార్త, అక్టోబర్ 12: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో వరంగల్ తూర్పు అభివృద్ధి మాత్రం నత్తనడకలోనే కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "కొండంత" అండతో ముందుకు సాగుతున్నా అభివృద్ధి పనులు ఫలప్రదం కాలేదని స్థానికులు గుసగుసలాడుతున్నారు. కొండా దంపతులు





2లో..



# 21మంది అరెస్ట్‌కు.. రంగం సిద్ధం

2 లో..

- మిల్లు యజమానే సూత్రధారి!
- శాయంపేట మండలంలో ధాన్యం సేకరణలో భారీ మోసం
- సుమారు రూ.1.86 కోట్ల నిధులు పక్కదారి
- సివిల్ సప్లయ్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ శశిధర్‌రాజు

హన్మకొండ బ్యూరో, అక్టోబర్ 12.ప్రభాతవార్త హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ధాన్యం కొనుగోళ్లలో భారీ మోసం జరిగిందని సివిల్ సప్లయ్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ సీ శశిధర్‌రాజు వెల్లడించారు. అధికారులు, ప్రైవేట్ వ్యక్తులు కుట్ర చేసి, నకిలీ రైతులను సృష్టించి ప్రభుత్వ నిధులను పకదారి పట్టించారని

## మేడారంపై.. అశ్రద్ధగా ఉండొద్దు

మంత్రి సీతక్క



2 లో..



- ఎరువులు, పురుగుమందుల విక్రయానికి గ్రామపంచాయతీ అనుమతులు నిల్
- ఆర్థిక లావాదేవీల మనీ లాండరింగ్ ఫుల్..
- ధాన్యం క్రయ విక్రయాల వ్యాపారినా...?
- రేషన్ బియ్యం దందా ముఠా నాయకురాలా..?

# ఆమె.. ఎవరు?

### రేషన్ షాపు డీలరా...? ● ఎరువులు, పురుగుమందుల విక్రయదారినా..?



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త ; ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నిండిన సందర్భాలు అతి తక్కువ. కానీ ఏజెన్సీ ప్రాంతంలోరేషన్ డీలర్ అవతారంలో కొంతకాలంగా కొందరు లబ్ధిదారులకు చేరాల్సిన నాణ్యమైన బియ్యం అమ్ముకుంటున్నట్టు బహిరంగ ఆరోపణలే ఉన్నాయి.గతంలో కిరోసిన్ కోటా అక్రమ విక్రయాలకు తొలి బీజం వేసిన ఆమె నేడు కోట్ల రూపాయల వ్యాపారానికి అధిపతి. చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలకు వారి ఇంటి పేరు కన్నా "స్టోర్" అంటేనే సుపరిచితం.

2 లో..

# ఆమె ఎవరు...?

(మొదటి పేజీ తరువాయి..)

బీరెల్లి నుండి బతుకుదెరువు కోసం వలస వచ్చి పురుగుమందుల దుకాణంలో నెలకి 500/ రూపాయల జీతంతో గుమస్తాగా చేరి నేడు ములుగు జిల్లాలోనే ఎరువులు పురుగుమందుల వ్యాపారంను శాసించే స్థాయికి ఎదిగిన క్రమంలో తెరచాటున ఎన్నో అక్రమాల పునాదులే ఉన్నాయని స్థానిక ప్రజలు మాట్లాడు కుంటున్నారు. తనను నమ్మిన యాజమాన్యానికి చిక్కుల లెక్కలతో కోట్ల రూపాయల కుచ్చుటోపి పెట్టిన ఘనత చరిత్ర వీరిదనే బహిరంగ ఆరోపణలే అనేక ఉన్నాయి. రేషన్ షాప్ డీలర్ మాటున స్థానికంగా ఎన్నో ఏళ్లుగా పేద ప్రజల బియ్యం కొల్లగొట్టిన క్రమంలో ఆమెకు గత అధికారుల అండ పెద్ద ఎత్తున ఉన్నట్లు వినికిడి. స్థానికంగా నిర్వహిస్తున్న ఎరువుల పురుగుమందుల క్రయ విక్రయాలు గ్రామపంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు లేవని స్థానిక అధికారులు ధ్రువీకరించి ఇచ్చారు. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఎరువులు పురుగు మందుల షాపు ఆర్థిక లావాదేవీలు మొత్తం బ్లాక్ మనీ అనే వినికిడి. అడ్డదారిలో ధాన్యం క్రయవిక్రయాలకు తెరలేపిన క్రమంలో అడుగడుగున అక్రమాలే అని సమాచారం. పూరెడిపల్లి పరిసర ప్రాంతాల్లో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా భూములు పట్టా మార్పిడి చేసినట్లు కూడా సమాచారం ఉంది. ఆ పద్మావతి కరుణ కటాక్షంతో ఏజెన్సీ ప్రాంతంలో 500/ రూపాయల నెల జీతగాడు గుమస్తా స్థాయి నుండి నేడు సంవత్సరానికి కోట్ల రూపాయల వ్యాపారం చేసే స్థాయికి ఎదిగిన క్రమం పాత్యాంశంగా మలిస్తే ఎందరో ఆదివాసి గిరిజనులు జీవితాలలో వెలుగు నిండుతుందని ప్రజలు అంటున్నారు. రేషన్ డీలరు ఆమె.. ఎరువులు పురుగు మందుల షాపు యజమాని ఆమె.. ధాన్యం క్రయవిక్రయదారు ఆమె.. దొడ్డి దారిన బియ్యం విక్రయించేది ఆమె అన్నది బహిరంగమే. ఈ క్రమంలో ప్రజలు ఆమె రేషన్ డీలర్ రా..? లేక ఎరువులు, పురుగుమందుల విక్రయదారినా..? లేక ధాన్యం క్రయ విక్రయాల వ్యాపారినా...? అనే లోగుట్టు సంబంధిత శాఖ అధికారులే తేల్చాలని కోరుతున్నారు. పద్మావతి ఆశీస్సులతో ఏజెన్సీ ప్రాంతంలో మనీలాండరింగ్, అక్రమంగా భూమి పొందిన వైనం, అనధికారిక కోట్ల రూపాయల లావాదేవీల వ్యవహారంపై మరో కథనం త్వరలో మీ ముందుకు.

## మేడారంపై అశ్రద్ధగా ఉండొద్దు

మేడారం, ప్రభాతవార్త

మేడారంపై అశ్రద్ధ ఉండొద్దని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ఏక కాలంలో అన్ని పనులు కావాలన్నారు. మేడారాన్ని ఆదివారం కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,ఎస్పీ శబరీస్ ఇతరశాఖల అధికారులతో కలసి సందర్శించారు. చేపట్టె పనులను ఆమెపరిశీలించారు. భక్తుల రద్దీబాగా ఉన్నప్పటికి పనులను పరశీలించడం ఎంతొకష్టంతొ కూడుకున్న విషయం, మ్యాప్ ద్వారా పనుల పరశీలించి ఈ సందర్భంగా మాట్లాడారు, ఈ సారిచేపట్టే పనులు నాణ్యతగా, శాశ్వతంగా ఉండునట్లు చేపట్టాలన్నారు. కలెక్టర్, ఎస్పీలులె మంత్రికి వివరించె,, జాతర పనులను మాష్టర్ ప్లాన్‌తో చేయాలనిముందుగా చెప్పినట్లు జరుగుతాయని అన్నారు కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,ఎస్పీ శబరీష్ లు మంత్రికి అర్థమయె విధంగా తెలిపారు. ఎట్టిపరిస్తితుల్లో ఆలస్యం కానేరవన్నారు గతవారంలో మేడారం వచ్చినప్పుడు గద్దెలకు ఇరువైపుల క్యూలైన్లకు మార్కింగు ఇచ్చారు. ఆర్ డబ్ల్యూ ఎస్ ,,,ఆర్ అండ్ బి ,,పి ఆర్ ,దేవాదాయశాఖ అధికారులు ఉండాలని ఆదేసిస్తె రెండుశాఖల అధికారులు గైర్హాజర్ కావడం జరిగిందన్నారు చేపట్టె పనులతొ తాగునీటి ఏర్పాట్లు చేస్తుకు వాల్లుకూడ ఉంటె అవగాహన అయ్యేదన్నారు భక్తుల ఇబ్బందిపడకుండా జాగ్రత్తలు అవసరమన్నారు. ..ఆర్కిటెక్ విధానంతొ అద్బుత ముగా పను లు,,ఆర్కిటెక్ ఉన్నతాదికారి మ్యాప్ సాయంలొ గద్దెలవిస్తరణ, ఆధునిక హంగు లతొ చేపట్టె పనులు తక్కువకాలంలొ పూర్తయెవిధంగా ఉంటాయన్నారు, గద్దెలకు వెల్లెందుకు అర్చేగేట్లు కుడా ఎంతొ అద్బుతంగా ఉంటాయన్నారు చూడ ముచ్చగా ఉంటాయని తెలిపారు, ఆర్కిటెక్ విధానమె అంతబాగా చేస్తారన్నారు, మంత్రి సీతక్క షంతొషంవ్యక్తం చేశారు, పనులు ఇప్ప టికె ప్రారంభం కావలసి ఉంది అందరు ఎదిరిచూస్తున్నారు. పనులు ఆధునిక టెక్నాలజీ అనిచెప్పుతున్నామన్నారు, ప్రజలు మెచ్చెవిధంగా ఆధివాసులు కూడా మాసంప్రదాయం ఉట్టిపడేవిధంగా ఉన్నాయని చెప్పుకోవాలని తెలిపారు. ఆదివాసీ సంప్రదాయం ఉట్టిపడే విధంగా,,,మేడారం మహజాతర పనులు ఆదివాసి సంప్రదాయం ఉట్టిపడేవిధంగా ఉండాలని ప్రభుత్వం ముందుగానె ఆదేశించింది, ఆప్రకారమె పనులు చేస్తారని కలెక్టర్ ,ఎస్పీలు సూచించారు. మేడారం జాతర చూసినవాల్లంతా దేశ,విదేశాల్లొ ముచ్చటించుకునే విధంగా ఆర్కిటెక్ విధానం ఆదునిక హంగులు ఉఅటాయన్నారు రోడ్ల విస్తరణ, తాగునీటీ సౌకర్యాలు ఏర్పాటుచేసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రిసీతక్క ఆదేశించినట్లు రాబోయె పదితరాల దాక మేడారాన్ని మరచి పోవద్దన్నారు. అనంతరం దేవతలను దర్సించు కుని మొక్కులు సమర్పించారు, ములుగు డీ ఎస్పి రవీందర్, అదనపుకలెక్టర్ మహేందర్ జి ములుగు గ్రంథాలయచైర్మెన్ రవీందర్ నాయక్ మార్కెట్ చైర్ పర్సన్ రేగకళ్యాణి, మేడారం ట్రస్టుబోర్డుచైర్మెన్ ఆరెంలచ్చుపటేల్, జిల్లా అద్యక్షులు పైడాకుల అశోక్, తాడ్వాయి మండల పార్టీ అద్యక్షుడు బొల్లుదేవెందర్ ,పస్రా సి ఐ దయాకర్ ,తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, తహశీల్దార్ సురేష్ బాబు, మండలనాయకులు పాకసాంబయ్య, పులిసంపత్ గౌడ్, ముజాఫర్, ఫీరీలవెంకన్న, బత్తినిరాజు, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి "కొండంత" అండా!

(మొదటి పేజీ తరువాయి..)

ఏ పార్టీ నుండి నిలబడ్డా ప్రజలు తిరుగులేని విజయాన్ని అందజేసిన విషయం తెలిసిందే. ప్రజా ప్రీతి, అభిమానంతో వారిని తూర్పు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. అయితే, మంత్రి మండలిలో సురేఖమ్మకు కీలక భూమిక పోసే అవకాశాలు ఉన్నప్పటికీ, అంతర్గత విభేదాలు, అచ్చిరాని ఖయ్యాలు ఆగం అవుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులు తమ స్థానం కోల్పోతున్నారనే ఆందోళనలో ఉన్నారు. అభివృద్ధి ఎక్క? అనే ప్రశ్న వరంగల్ తూర్పు వీధుల్లో మార్మోగుతోంది. కార్పొరేటర్లు, స్థానిక నేతలు, అధికార యంత్రాంగం మధ్య సమన్వయం లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు నేలపై కనిపించడం లేదు. కొండంత అభిమానం ఉన్నప్పటికీ, వివాదాలే వేదికగా మారాయి. సురేఖమ్మ చేసిన రాజకీయ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించాయి. ఇక తాజాగా సమ్మక్క సారలమ్మ ఆలయ టెండర్ల వివాదం హస్తిన దాకా వెళ్లింది. అభివృద్ధి దిశగా అడుగులు వేయాల్సిన తూర్పు రాజకీయాలు వివాదాల్లోనే మునిగిపోతున్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# 21 మంది అరెస్టుకు రంగం సిద్ధం..?

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. శనివారం సాయంత్రం హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఓఎస్డీ ప్రభాకర్, ఇన్‌స్పెక్టర్ సైదులుతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పక్కాగా తెలిసిన సమాచారం మేరకు.. 202425 రబీ సీజన్‌లో శాయంపేట మండలం శాయంపేట, కాట్రపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు విచారణలో తేలిందన్నారు. కమలాపుర్ సాంబశివ మినీ మోడ్రన్ రైస్‌మిల్లు యజమాని బెజ్జంకి శ్రీనివాస్ ఈ అవినీతికి సూత్రధారుడని దర్యాప్తులో తేలిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో శ్రీనివాస్ కుమ్మక్కై అధికారిక ఆన్‌లైన్ ధాన్యం సేకరణ నిర్వహణ వ్యవస్థ(ఓపీఎంఎస్) పోర్టల్ ద్వారా 12 మంది నకిలీ రైతులు(తన కుటుంబ సభ్యు లు, సన్నిహిత బంధువులు) వివరాలను నమోదు చేసి అవినీతికి పాల్పడ్డాడని వివరిం చారు. నకిలీ రైతుల పేరుతో 278 ఎకరాలు సాగు చేసినట్లుగా చూపి రూ.1,84,63,088 విలువ చేసే 8,049.6 క్వింటాళ్ల ధాన్యం సేకరించకుండా, రవాణా చేయకుండానే సేకరించినట్లు చూపి మిల్లరు బెజ్జంకి శ్రీనివాస్ అవినీతికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ మొత్తాన్ని అక్రమంగా క్లెయిమ్ చేసి 12 మంది నకిలీ రైతుల అకౌంట్ల ఖాతాలకు బదిలీ చేశారన్నారు. వ్యవసాయ శాఖ ఏవో గంగ జమున, ఏఈవోలు బీ అర్చన, ఎం సుప్రియ వారి లాగిన్ ఐడీలను శాయంపేట ఐకేపీ ఇన్‌చార్జి బీ హైమావతి, కాంట్రపల్లి ఐకేపీ ఇన్‌చార్జి అనితకు అప్పగించగా.., బండ లలిత, వాంకు డోత్ చరణ్, రవాణా కాంట్రాక్టర్ సుధారాణి రాజేశ్వర్‌రావు సహకారంతో బెజ్జంకి శ్రీనివాస్ అవినీతికి పాల్పడట్టు విచారణలో తేలిందని శశిధర్‌రాజు పేర్కొన్నారు. అయితే రవాణా కాంట్రాక్టర్ సుధారాణి రాజేశ్వర్‌రావు శాయం పేట ఐకేపీ కేంద్రంలో 24, కాంట్రపల్లి ఐకేపీ కేంద్రంలో మూడు కలిపి మొత్తం 27 ట్రక్ షీట్స్ ద్వారా ధాన్యం రవాణా చేసినట్లు ( ధాన్య ం భౌతికంగా రవాణా చేకుండా) క్లెయిమ్ చేశా రని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసి రవాణా చేసినట్లు నకిలీ లారీ చిట్టీలు, టోకెన్ పుస్తకాలు సృష్టించి రికార్డులను తారుమారు చేసి ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు రవాణా చేసినట్లు చూపడంతో సివిల్ సప్లయ్ కార్పొషన్ నుంచి మోస పూరిత చెల్లింపులకు దారి తీసిందని వివరించారు. అక్రమంగా క్లెయిమ్ చేసిన రూ.1.86 కోట్లకు పైగా నిధులు, రవాణా చార్జీలను తక్షణమే రికవరీ చేయాలని, తదుపరి బోనస్ చెల్లింపులు చేయరాదని సివిల్ సప్లయి కార్పొరేష్‌కు సూచనలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మోసంలో భాగస్వాములైన రైస్ మిల్లర్, వ్యవసాయ శాఖ అధికారులు, ఐకేపీ కేంద్రాల నిర్వాహకులు, రవాణా కాంట్రాక్టర్, నకిలీ రైతులపై శాయంపేట పోలీస్ స్టేషన్‌లో హనుమకొండ జిల్లా సివిల్ సప్లయి కార్పొరేషన్ డీఎం ఫిర్యాదు చేశారని తెలిపారు. ధాన్యం ప్రొక్యూర్‌మెంట్ విషయంలో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చర్యలు తప్పవని శశిధర్ రాజు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

### 21 మందిపై కేసు నమోదు

202425 రబీ సీజన్‌లో ఐకేపీ కొనుగోళ్లలో జరిగిన అవినీతిపై శాయంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. జిల్లా సివిల్ సప్లయ్ అధికారులు శనివారం ఫిర్యాదు చేయగా, అక్రమాలకు పాల్పడిన 21 మందిపై కేసు నమో దు చేసినట్లు ఎస్సై జక్కుల పరమేశ్ వెల్లడిం చారు. శాయంపేట, కాట్రపల్లి కేంద్రాల్లో యాసంగిలో ఐకేపీ ధాన్యం కొనుగోళ్లలో రూ.1.86 కోట్లు అవినీతి జరిగినట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. కమలాపూర్‌కు చెందిన సాంబశివ మినీ మోడ్రన్ రైస్‌మిల్ యజమాని బెజ్జంకి శ్రీనివాస్‌పై ఏ1 కేసు, బండ లలిత, వాంకుడోత్ చరణ్, హైమావతి, అనిత, గంగా జమున, అ ర్చన, సుప్రియ, రాజేశ్వర్‌రావు, వడ్లూరి నవత, కల్యాణ్, శ్రీచరణ్, బెజ్జంకి శోభారాణి, శివకుమార్, చందు, వడ్లూరి రాజేందర్, బెజ్జంకి పూ నమ్‌చారి, వేమునూరి శ్రీనవ్య, శ్రీనివాసాచారి, ఉదయలక్ష్మి, చిర్లనేహ సిందు తదితరులపై కేసు నమోదైనట్లు చెప్పారు. ఇందులో ప్రభుత్వ ఉద్యోగులు, నకిలీ రైతులు, ఐకేపీ నిర్వాహకులు, ఇతరులు భాగస్వాములైనట్లు తెలిపారు. వీరందరిపై బీఎన్ఎస్ సెక్షన్ 318 ప్రకారం చీటింగ్ కేసు నమోదైందని పేర్కొన్నారు. పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామని చెప్పారు.

# వరంగల్ జిల్లాలో పల్స్ పోలియో విజయవంతం

**బాధ్యతాయుతంగా సహకరించిన జిల్లా ప్రజలు, అధికారులు**

**సిబ్బంది కృషి అభినంద నీయం**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు**

వరంగల్ సిటీ అక్టోబర్ 12 ప్రభాతవార్త



పల్స్ పోలియో వినియోగంలో వరంగల్ జిల్లా ప్రజలు ప్రభుత్వం అధికారులు సిబ్బంది కృషితో 97శాతం విజయవంతం అయ్యిందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపారు. ఆదివారం వరంగల్ నగరంలో పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాలు , పట్టణాలలో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసామని అన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మొదటి రోజు ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారు అన్నారు. తరువాత రెండు రోజులు మిగిలిన వారు ఉంటే ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహలకు, ఆస్కారం లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యవంతమైన పిల్లలే రేపటి దేశానికి సంపదని పిల్లల విషయంలో ఎలాంటి నిరక్ష ్యం చేయకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరినారు. వ్యాక్సినేషన్ తీసుకోవడానికి అర్హత కలిగిన 20వేల 121 మంది పిల్లలకు 98 శాతం మంది పిల్లలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పోలియో వ్యాక్సినేషన్ తీసుకొని పిల్లలను రేపు మా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా ఇంటింటికి సర్వే నిర్వహించి మిస్సయిన ప్రతి బిడ్డకు వ్యాక్సినేషన్ వేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.ప్రకాష్, స్టేట్ అబ్జర్వేర్స్ డా.ప్రసాద్, అశోక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డా. విజయ్ కుమార్, స్థానిక వైద్యాధికారి డా.దిలీప్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

# సబ్‌జైల్‌లో రిమాండ్‌లో ఉన్న ఖైదీ మృతి

**- అధికారుల నిర్లక్ష్యమేనంటూ**

**కుటుంబ సభ్యుల ఆందోళన**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : సబ్‌జైల్లో రిమాండ్‌లో ఉన్న ఖైదీ మృతిసంఘటన పట్ల జనగామ జిల్లాకేంద్రం ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురైంది. కాగా, ఖైదీ మృతికి జైలు అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చేపట్టారు. సంఘటనకు సంబంధించి మృతుడు వారాల మల్లయ్య(42) భార్య వారాల హైమ పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి.... దేవరుప్పుల మండలం సింగరాజుపల్లికి చెందిన వారాల మల్లయ్య కూలీ పనిచేసుకుంటూ జీవించే వాడని, కాగా కొద్దిరోజుల క్రితం స్థానిక వడ్రంగి అయిన సదకంటి బ్రహ్మచారితో ఇంటివద్ద జరిగిన చిన్న తగాదాతో తన భర్త మల్లయ్యపై బ్రహ్మచారి చేసిన ఫిర్యాదు మేరకు దేవరుప్పుల పోలీసులు కస్టడీలోకి తీసుకుని జిల్లా జైలుకు ఈనెల 8వ తేదీన తరలించారన్నారు. కాగా, ఈనెల 11న (శనివారం) మల్లయ్య విషం కారణంగా ప్రమాదకర స్థితిలో చావుబతుకుల మధ్య ఉన్నాడని, జనగామ ఏరియా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం అందచేశారన్నారు. కాగా, అక్కడ పరిస్థితి విషమించడంతో వరంగల్



ఎంజీఎంకు తరలించగా శనివారం సాయంత్రం మరణించినట్లు తెలిపారు. తన భర్త మల్లయ్య అనూహ్యంగా మరణించడంపట్ల పూర్తిబాధ్యత జైలు అధికారులు, సిబ్బందే కారణమని మల్లయ్య భార్య హైమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ప్రస్తుతం తాను ఐదునెలల గర్భవతినని, కడుపేదరికంలో జీవించే తాము కూలీవనిచేసుకుంటు జీవనోపాధి వెళ్లదీస్తున్నామని, తన భర్త మల్లయ్య మరణంతో తమ కుటుంబం దిక్కుతోచని స్థితిలో వీధినపడిందన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన చిన్న ఘర్షణపై పోలీసుల అత్యుత్సాహంతో తనభర్తను జైలుకు పంపించడమే కాకుండా జైలులో నా భర్త చనిపోవడానికి, తమ కుటుంబం రోడ్డునపడడానికి ముఖ్య కారణం అన్నారు. ఈవిషయమై ఉన్నతాధికారులు పూర్తి విచారణ చేపట్టి వెంటనే జైలు అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు తన భర్త పోస్టుమార్టంను ఉన్నతాధికారుల సమక్షంలో పూర్తిగా వీడియో రికార్డు మధ్య జరిపి తన భర్తకు గల కారణాలు తెలియచేయడంతోపాటు తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధితురాలు హైమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

**- సబ్‌జైలుముందు ధర్నా..:**

సబ్‌జైలులో ఆత్మహత్యాయత్నం చేసిన మల్లేష్‌ను గుట్టుచప్పుడు కాకుండా చికిత్స కోసం జైలు అధికారులు తరలించడంపట్ల, అతడి మృతికి వారి నిర్లక్ష్య వైఖరిపట్ల కుటుంబ సభ్యులు, బంధువులు సబ్‌జైలుముందు ఆదివారం సాయంత్రం వరకు కూడా ఆందోళన చేపట్టారు. కాగా, సబ్‌జైలర్ మల్లయ్య దహన సంస్కారాలకు రూ.30వేలు ఇస్తానని తెలియచేయగా కుటుంబ సభ్యులు అందుకు నిరాకరించినట్లు తెలిసింది. అదేవిధంగా ఆందోళన విషయమై తిరిగి రేపుకూడా చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.



# నేరాలు-దారుణాలు

## సోమిడిలో పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం

అక్టోబర్ 12 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)



62వ డివిజన్ సోమిడి కమ్యూనిటీ హాల్ లో పోలియో దినం కార్యక్రమం లో పాల్గొ కార్పొరేటర్,జక్కుల.రవీందర్ యాదవ్ 5 సంవత్స రాల లోపు ప్రతి బాలబాలికకు పోలియో చుక్కలు వేయించాలి.ఇది మీ పిల్లల ఆరోగ్యం కోసం చాలా అవసరం.మీ సమీప బూత్కు వెళ్లి పోలియో చుక్కలు వేయించండి. అని కోరారు.ఈ సేవ కార్యక్రమంలో ఆశ వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు,పాల్గొన్నారు

## సీసీటీవీ లపై అవగాహన సదస్సు

అక్టోబర్ 12 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)



కాజీపేట్ మండల పరిధిలోనిమడికొండ,టేకులగూడెం కాలనీలో ప్రజలకు,కిరాణా షాపుల యజమానులకు సీసీటీవీ అవగాహన కల్పించే సదస్సును మడికొండ,సిఐ,పుల్యాల.కిషన్, ఎస్సై,పెగడ.రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం స్థానికంగా టేకులగూడెం గ్రామం కాలనీలో జరిగింది.సదస్సుకు అనేక మంది కాలనీవాసులు,యువతి,యువకులు,కిరాణా షాప్ యజమానులు హాజరయ్యారు. ప్రస్తుతం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో దోపిడీ, దొంగతనాలు చోటుచేసుకుంటున్న కారణంగా భద్రతాపరమైన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం అవసరమని సిఐ,పుల్యాల.కిషన్ అన్నారు.ఈ సందర్భంలో ప్రతి వీధులలో, సీసీటీవీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా భద్రతను మెరుగుపరచవచ్చని సూచించారు.

**అప్రమత్తంగా ఉండండి సిఐ,పుల్యాల.కిషన్ సూచనలు**

సదస్సులో సిఐ,పుల్యాల.కిషన్ మాట్లాడుతూ,"ప్రస్తుత పరిస్థితుల్లో అనుమానాస్పద వ్యక్తులు, సంఘవిద్రోహ శక్తులు గ్రామాలలో, సంచరిస్తున్నాయి.ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండడం అవసరం. కెమెరాలు నేరస్తులపై గట్టి నియంత్రణ సాధించడానికి ముఖ్యమైన సాధనం" అని చెప్పారు.ఏమైనా అనుమానిత వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.దొంగతనాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం,కిరాణా షాప్ యజమానులు కూడా పోలీసులకు సహకరిస్తే గ్రామాలలో శాంతిభద్రతలు మెరుగవుతాయని సిఐ,పుల్యాల.కిషన్,అభిప్రాయపడ్డారు.సీసీటీవీ అమరిక ద్వారాదొంగతనాలను,దోపిడీలను సమర్థవంతంగా అరికట్టవచ్చని అన్నారు. సదస్సులో పాల్గొన్న టేకులగూడెం గ్రామం కాలనీ వాసులు, యువతీయువకులు,కిరణం షాప్ యజమానులు,సిఐ,పుల్యాల.కిషన్ సూచనలతో సంతృప్తి వ్యక్తం చేసి,భద్రతా చర్యల్లో సహకారం అందిస్తామని తెలియజేశారు. మడికొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ,పెగడ.రాజ్ కుమార్,పోలీస్ స్టేషన్ సిబ్బంది,కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్, టేకులగూడెంకాలనీలోని మాచర్ల.మహేష్ చంద్ర ఆరుముళ్ళ.రాజు,సెద్రెక్,మాచర్ల.జడ్సన్,కుమారస్వామి,కటుకూరి.క్రిస్టఫర్ ,ప్రవీణ్,కందిక.కరుణాకర్,మాచర్ల.కరుణాకర్,మహిళలు,యువతి,యువకు లు అధిక సంఖ్యలో పాల్గొని సీసీ కెమెరాల అవగాహన కల్పించినందుకు టేకులగూడెం గ్రామ కాలనీవాసులు కృతజ్ఞత తెలియజేశారు.

# కన్నుల పండుగగా వేటవెంకటేశ్వర స్వామి

గార్ల,అక్టోబర్12,ప్రభాతవార్త: వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ముగింపులో భాగంగా ఆదివారం స్వామివారికి వేద పండితులు గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు, రఘు వెంకట రామాచార్యులు, అర్చక బృందం ఆధ్వర్యంలో సన్నాయిమేళతాళాలు, వేద మంత్రోచ్ఛరణల నడుమ సుదర్శన చక్రస్నానం వేభవంగా నిర్వహించారు. ఉదయం దోపోత్స వం, గజవాహన సేవ, శ్రీచక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం ద్వజారోహణ, ఋత్విక్ సన్మానం, ద్వాదశ సేవలు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ద్వజస్థంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ప్రీతిపాత్రుడైన భక్తుడు స్వామివారి కార్యం కోసం చౌర్యం చేసి మొక్కులు చెల్లించుకున్న విధానం బ్రహ్మోత్సవాల్లో చివరి ఉత్సవం దోపోత్సవం దృశ్యమాలికగా దర్శనమిచ్చాయి. బ్రహ్మోత్సవాలను వైభవంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు సహకరించిన పోలీస్‌శాఖ, మాజీ ప్రతినిధులు, ప్రముఖులు పెద్దలు, భక్తులు ప్రజలందరికి ఆలయ



కార్యనిర్వహణ అధికారి గూడూరు సంజీవరెడ్డి, ఆలయ వంశపారంపర్య అర్చకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు వరుచూరి కుటుంబ రావు, కనకమ్మ, రాములునాయక్, బక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**-శ్రీ వేట వెంకన్నకు 132గ్రాముల కాసులపేరు బహుకరణ:**

కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా కొలిచే వేట వెంకటేశ్వర స్వామి వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్.టి.ఆర్ జిల్లా జగ్గయ్యపేట శివారు ముక్త్యాయల అలకనంద రివర్ ఫ్రంట్‌కు చెందిన అట్లూరి వీరరాఘవ రాయ చౌదరి,గౌతమి దంపతులు 132గ్రాముల వెండి బంగారు పూతతో కాసులపేరును సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రామాయణం గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు, రామాచార్యులు కాసులపేరును స్వామివారి వాదాల వద్ద ఉంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ రావు, కనకమ్మన, టిటిడి జిల్లా ప్రచార మండలి సభ్యులు రాములునాయక్, తదితరులు పాల్గొన్నారు.



# తరాలపెళ్లిలో పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం

అక్టోబర్ 12 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండల్ 45వ డివిజన్ తరాలపెళ్లి నగరంలో ఐదేళ్ల లోపు పిల్లల పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పోలియో చుక్కలు వేయించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్,వైశాలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏల్పుగొండ.చంద్రుడు,గ్రామపట్ట



అధ్యక్షుడు,ఎండి బషీర్, కాజీపేట్ మండల ఉపాధ్యక్షులు దాసరి కార్తీక్ మరియు 45వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇల్లందుల సంతోష్ ఇంద్రమ్మ కమిటీ మెంబర్ జేరుపోతుల కృష్ణంరాజు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎర్ర.గణేష్,జవాజీ.రమేష్ ఏ.ఎన్.ఎం, లావణ్య,ఆశ వర్కర్, రమాదేవి, కోమల సి.ఎ,విమల,తదితరులు పాల్గొన్నారు

# కాటారం వార్త

## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మట్టి అందజేత

కాటారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త



హైదరాబాద్ కొత్తపేటలో 33అడుగుల కొండా లక్ష్మణ్ బాపూజా కాంస్య విగ్రహవిష్కరణ భూమి పూజ త్వరలో జరుపబడుతుందని అఖిల భారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్, అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఎలుబాక సుజాత తెలిపారు. ఈమేరకు రాష్ట్ర నలుమూలల జిల్లాలైన 33 జిల్లాల నుండి విగ్రహ ఏర్పాటుకై మట్టిని తీసుకురావడం జరిగిందని, అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు గోనె భాస్కర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఎలుబాక సుజాత ఆధ్వర్యంలో అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొన్నారు.

## సమ్మయ్యను పరామర్శించిన మాజీ ఉపసర్పంచ్

కాటారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త



కాటారం గ్రామ పంచాయతీ పరిధిలోని గారెపల్లి గ్రామానికి చెందిన అడువాల సమ్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ హన్మకొండలోని ఆసుపత్రికి వెళ్లి అడువాల సమ్మయ్య యోగ క్షేమాలు తెలుసుకొని వారిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించి సమ్మయ్య త్వరగా కోలుకునేలా చూడాలని ఆసుపత్రి నిర్వాహకులను కోరినట్లు తెలిపారు.

## పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా గటిక విజయ్‌కుమార్

నెక్కొండ, అక్టోబర్ 12, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం నూతన అధ్యక్షునిగా వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గటిక విజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పెరిక సంఘం సర్వసభ్య సమావేశం కోకాపేటలోని పెరిక కుల ఆత్మగౌరవ భవనంలో ఆదివారం వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు డాక్టర్ విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. విజయ్ కుమార్ గతంలో తెలంగాణ సీఎం పీఆర్వోగా పనిచేయడంతోపాటు, వివిధ ఛానళ్లు, న్యూస్ పేపర్లలో జర్నలిస్టుగా పనిచేశారు. ప్రస్తుతం ఐ న్యూస్ ఛానల్ డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. పెరిక కుల ఆత్మగౌరవ భవన కమిటీ చైర్మన్‌గా సుందరి భాస్కర్ ఎన్నికయ్యారు. రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ ముదినేని వీరయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీరాం భద్రయ్య, బండి పుల్లయ్య, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మద్దా లింగయ్య, దాసరి మల్లేశం, శ్రీరామ్ దయానంద్, నాయకులు చుంచు ఉషన్న పాల్గొన్నారు.

# కార్మికుల ఉద్యోగాల ఎగవేతకు కుట్రలు

**బిఎంఎస్ చొరవతో ఎగ్రేషియా 15 లక్షల నుండి 25 లక్షలకు పెంపు**

**అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రసిడెంట్**

భూపాలపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రసిడెంట్ మాట్లాడుతూ... దేశంలో బొగ్గు గని కార్మికులకు దీపావళి బోనస్ దేశ చరిత్ర లో ఎన్నడు విధంగా భారీగా 9250 రూ. లు పెద్దలు జాతీయ బొగ్గుగనుల ఇంచార్జి కొత్తకాపు లక్ష్మా రెడ్డి నాయకత్వంలో సాధించు కోవడం జరిగింది. మెడికల్ బోర్డు ఉద్యోగాల జాప్యం ఎందుకో జవాబు చెప్పాలి. సింగరేణిలో అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులు కుట్ర పూరితంగా బొందపెట్టాలని చూస్తున్న సింగరేణి మరియు రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నట్లు స్పష్టంగా కనబడుతుంది. సింగరేణి లో గత తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబు గారి హయాంలో సింగరేణి కార్మికుల వారసత్వ ఉద్యోగ హక్కు బొందపెట్టడానికి సింగరేణి లో ఉద్యోగ కాళీలు లేవని, నూతన బొగ్గు గనులు వచ్చాక కాళీలను బట్టి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి సర్క్యులర్ జారీ చేసింది. దాన్ని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఒప్పందం చేసుకొని పది సంవత్సరాలు కాలయాపన చేపించి చివరకు కార్మికులకు ఉద్యోగాల్లో మొండి చెయ్యి చూపించి కార్మికుల పిల్లల జీవితాలను నాశనం చేసినట్లుగానే నేడు సింగరేణి యాజమాన్యం కాంగ్రెస్ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడి రాజకీయ వారసుడు తెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనుసన్నల్లో సింగరేణి యాజమాన్యం కలసి నాడు 1998 లో చేసిన కుట్ర పూరితంగా మెడికల్ బోర్డు నిలిపివేస్తూ గత 8 నెలలనుండి బోర్డు నిర్వహించకుండా అన్ఫిట్ లో వున్నా కార్మికులకు డ్యూటీ చెయ్యలేక జీతాలు లేక కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్న యానామాన్యం స్పందించడం లేదు. గుర్తింపు ప్రాతినిధ్యం బాధ్యత గల సంఘాలు యాజమాన్యానికి బ్రభుత్వానికి లొంగుబాటు వైఖరి ఆవలంబిస్తున్నాయి. పనేటికీ ఇన్ వాలిడేషన్ (ఆన్ ఫిట్) అయిన కార్మికుల పిల్లకు ఉద్యోగాలు ఇచ్చే విషయంలో ఖాళీలు లేవని నెపం పెట్టి ఉద్యోగాలు జాప్యం చేస్తున్నారు. వస్తావానికి మెడికల్ బోర్డు ద్వారా యాజమాన్యం కల్పించే ఉద్యోగాలు ఖాళీలతో సంబంధం లేదు. ఎందుకంటే కార్మికుని స్థానంలో కార్మికుల పిల్లల ఉద్యోగం కల్పిస్తున్నాం కొత్తగా ఉద్యోగాలు క్రియేట్ చేసి ఇవ్వడం లేదు. ఉద్దేశపూర్వకంగా కార్మికుల జీవితాలను నాశనం చేయానికి పునుకున్న సింగరేణి యాజమాన్యం విధానాన్ని కార్మికుల్లో ఎండగడుతూ మరో పోరాట కార్యాచరణ తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అదే విధగంగా కార్మికులు కార్మిక పిల్లులు మరో ఉద్యోగ నియామక పోరాటానికి సిద్ధం కావాలి

### గనుల టెండర్లను అడ్డుకున్న సంఘాలు క్షేమాపణ చెప్పాలి

బొగ్గు గనుల వేలంపాటను అడ్డుకున్న కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు క్షమాపణ చెప్పాలని సింగరేణికీ తీవ్ర నష్టం కలిగించిన కార్మిక సంఘాలు ఈ రోజు సింగరేణి భవిష్యత్తును సంకటంలోకి నెట్టాయి. బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఎంఎస్ స్వాగతిస్తున్నది. సింగరేణి యాజమాన్యం వేలంపాటలో పాల్గొని గనులను సింగరేణి దక్కించుకోవాలని సూచించారు. దీంతోనే సింగరేణి సంస్థతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆర్థికంగా బలపడతాయి, కార్మికుల శ్రేయస్సు మరియు కంపెనీ యొక్క మనుగడ కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో బి ఎం ఎస్ జాతీయ నాయకులు ప్రతినిధి బృందం 2021లో ఆనాటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి మెమొరాండం సమర్పించింది. ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ మైన్స్ అండ్ మినరల్స్ డెవలప్ మెంట్ యాక్ట్ ప్రకారం సింగరేణి యాజమాన్యం బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొంటే, గనులు తప్పకుండా సింగరేణికి కేటాయించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా నేటికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి గారు కూడా బొగ్గు గనుల టెండర్లల్లో సింగరేణి పాల్గొంటే తప్పకుండా బొగ్గు గనులు దక్కే విధంగా చూస్తామని సింగరేణి యాజమాన్యని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. అయినప్పటికీ, రాజకీయ కారణాలతో కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేయటానికి సంఘాలు రాజకీయ వ్యతిరేక ధోరణి ప్రదర్శించి, సింగరేణికి సంస్థ తీవ్ర నష్టాన్ని కలిగించిన రాజకీయ ప్రేరేపిత కార్మిక సంఘాలు కార్మికులకు క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. గనుల్లో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఆదుకోవడానికి ప్రస్తుతం ఉన్న ఎక్స్రేషియా మొత్తాన్ని 15 లక్షల నుండి 25 లక్షలను సాధించడానికి నిరంతర పోరాట ఫలితంగానే, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని 15 లక్షల నుండి 25 లక్షలకు పెంచారు. ఇది బిఎంఎస్ సాధించిన ఘనవిజయం అని హర్షం వ్యక్తం చేస్తూ, అదే విధంగా ఈ పెంపు సింగరేణిలో కూడా తక్షణమే అమలు చేయాలని సింగరేణి కాల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్ చేస్తోంది. ఈ సమావేశంలో నాయకులు రాసాకట్ల నర్సింగ రావు, కాడారి శంకర్ ,దయినేని నారాయణ, కొట్టూరి మల్లేష్, ఆడప రాజు, తాండ్ర మొగిలి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభల విజయవంతం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ

నర్మెట, అక్టోబరు 12 ప్రభాతవార్త :



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఐదవ మహాసభలను పురస్కరించుకొని ఆదివారం మండల సంఘంతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 24 25వ తేదీలలో మహబూబాబాద్ జిల్లా గార్లలో నిర్వహించే మహాసభలకు కారోబార్లందరూ గ్రామపంచాయతీ సిబ్బందితో సహా కలిపి సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల గౌరవ అధ్యక్షుడు చిర్ర వెంకటరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు జిల్లా కార్యదర్శి నారోజు రామచంద్రం, జిల్లా సభ్యులు వేల్పుల ఆంజనేయులు, మండల కార్యదర్శి గోల్కొండ మల్లయ్య, పండ్ల యాదగిరి, కుంటి యాదమ్మ కుంటి భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులు-బాలబాలికలకు అన్నదానం

జనగామ కల్చరల్, అక్టోబరు 12 ప్రభాతవార్త :

జనగామ పట్టణ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు పానుగంటి ప్రవీన్‌కుమార్ జ్ఞాపకార్థం ఆయన జన్మదినం సందర్భంగా ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి వృద్ధాశ్రమం, రెడ్డి సంక్షేమసంఘంలో ఉన్నటువంటి అనాథ వృద్ధులు, బాలబాలికలకు ప్రవీన్‌కుమార్ సతీమణి పానుగంటి సువార్త అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కొయ్యడ ఉదయ్‌కుమార్‌ను అభినందించిన అధికారులు

రఘునాథపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలకేంద్రంనికి చెందిన కొయ్యడ లక్ష్మీ ప్రభాకర్ పెద్ద కుమారుడు ఉదయ్ కుమార్ గత నెల వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో విజయం సాధించి పిర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్‌గా విధుల్లో చేరగా ఆదివారం మండలంలోని నిడిగొండ గ్రామంలో గల సిఎస్ఆర్ వెంచర్‌లోని వారి స్వగృహంలో ఉదయ్ కుమార్‌ను వివిధ శాఖలకు చెందిన అధికారులు వచ్చి శాలువాకప్పి సన్మానించారు. అభినందనలు తెలిపిన వారిలో విద్యుత్ శాఖ కరీంనగర్ డి ఇ కంచనపల్లి ఉపేందర్, ఎంజిఎం డాక్టర్ సిన్నపల్లి విజయ్‌కుమార్, ఇరిగేషన్ ఏఇ.కాత లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ మల్లేష్, రంగు శ్రీనివాస్, దున్నపోతుల రాజు, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పదవులు వద్దు.... పార్టినే ప్రాణం

**-మూడు దశాబ్దాలుగా గ్రామ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతూ..**


**-పార్టీలో ఆదర్శంగా నిలుస్తున్న మచ్చిక కుమరస్వామి**

చెన్నారావుపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

పదవులు రాక పార్టీతో తనకేం లాభం లేదంటూ నిరాశ, అసంతృప్తిలకు గురై పార్టీ పిరాయింపులు చేసే వారు కొందరు ఉంటే నేటి రోజుల్లో అందుకు భిన్నంగా ఓ సామాన్య వ్యక్తి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనప్పటికి పదువుల కంటే పార్టీనే ప్రాణం అంటూ ఒకటి కాదు రెండు కాదు ఏకంగా మూడు దశాబ్దాలకు పైగా గ్రామ పార్టీ బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీలో పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన మచ్చిక కుమారస్వామిగౌడ్ అనే వ్యక్తి ప్రస్తుతం కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికయ్యారు.

-ప్రజాప్రతినిధి కంటే పార్టీ ప్రాణం...

కాగా మచ్చిక కుమారస్వామి యువజన కార్యకర్తగా పార్టీలో చేరి ఓటు హక్కు రాగానే క్రియాశీలక సభ్యత్వం అందుకునానరు.



సుమారు మూడు దశాబ్దాల క్రితమే గ్రామ పార్టీ బాధ్యతలు చేపట్టినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఒకసారి బాధ్యతలు స్వీకరించాక తిరిగి వెనుదిరగకా కుమారస్వామి ఎలాంటి స్వార్థం లేకుండా పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీకే అంకితమయ్యాడన్నారు. అధికారం ఉన్నా లేకున్నా గ్రామస్థాయిలో ఎప్పుడు కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ అభివృద్ధికి నిరతరం కృషి చేస్తూ వస్తున్నాడన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినప్పటికి పదువులపై మోజు లేకుండా అందరిని ఏకం చేస్తూ కలిసికట్టు నిర్ణయాలు తీసుకుంటాడన్నారు. ప్రజాప్రతినిధిగా ఉండే అవకాశం వచ్చినప్పటికి కేవలం పార్టీ బాధ్యతలు నిర్వర్తిస్తాడన్నారు. పార్టీ పిరాయింపులు చేసే నేటి రోజుల్లో అందుకు భిన్నంగా పాత కొత్త అనే తేడ లేకుండా అందరితో కలివిడిగా ఉంటూ పార్టీకి, ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ ముందుకు వెళతాడన్నారు.

-గ్రామస్థాయిలో పార్టీ అభివృద్దే లక్ష్యం... అధ్యక్షుడు కుమారస్వామి...



కాగా గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యమని గ్రామపార్టీ అధ్యక్షుడు మచ్చిక కుమార స్వామిగౌడ్ ప్రభాతవార్త తో పేర్కొన్నారు. ఎన్నో పర్యాయాలు పార్టీ అభ్యర్థులను గెలిపించిన సందర్భాలు ఉన్నాయ న్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా పార్టీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. కాగా త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం, ప్రోత్సాహంతో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు.

## కురుమ సంఘం కమిటి ఎన్నిక

నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త



కురుమ కుల సంక్షేమ సంఘం డివిజన్ స్థాయి ఎన్నికలను ఆదివారం నర్సంపేట డివిజన్ కార్యాలయంలో నిర్వహించారు. నర్సంపేట కురుమ సంఘం డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా బుదగొండ బిక్షపతి కురుమ, గౌరవ అధ్యక్షులుగా కోరే సుధాకర్ కురుమ, ప్రధాన కార్యదర్శిగా పోతరాజు కంకల రాజు కురుమ, ఉపాధ్యక్షులుగా పోతరాజు బాబు, అమ్మ రాజేష్, కోరే రాము, సహాయ కార్యదర్శిగా మొర్రి సంతోష్, కోశాధికారిగా కంచు రాజు, ముఖ్య సలహాదారులుగా అమ్మ రాజు, కొమ్మ కిరణ్, అమ్మ ఓదెల, అమ్మ కిరణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా నరిగే ప్రవీణ్, కోరే రాజేష్, పోతరాజు లింగన్న, బుడిగొండ కుమారస్వామి, కడారి బీరయ్య, గణకులుగా అల్లి రవిలను ఎన్నుకునారు. ఎన్నికకు ఎలక్షన్ అధికారులుగా అమ్మ రాజు, కాలే కుమారస్వామిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కురుమ కుల మండల అధ్యక్షులు కార్యదర్శులు కురుమ కుల సభ్యులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్ కమీషన్‌ను ఏర్పాటు చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమీషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం గిర్నిబావిలో చల్లా ప్రవీణ్‌రెడ్డి ఇంటి ఆవరణంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఓసీ లందరు కలిసి పోరాటాల ద్వారా సాధించుకున్న అగ్రుల పేదల ఈడబ్ల్యూఎస్ పదిశాతం రిజర్వేషన్‌లపై జరిగే కుట్రలను తిప్పి కొట్టాలని జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఈడబ్ల్యూఎస్ కమీషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కమ్మ, బ్రాహ్మణ, వెలమ, రెడ్డి, మార్వాడి, కులస్తులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. 19న హన్మకొండలోని బిర్లాటెపెన్ మైండ్ స్కూల్ హాల్‌లో జరిగే ఓబీసీ సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చల్ల నర్సింహరెడ్డి, గోలి బక్కారెడ్డి, కంచరకుంట్ల నర్సింహరెడ్డి, బొమ్మనేని శ్రీనివాస్‌రెడ్డి, తోకల శ్రీనివాస్‌రెడ్డి, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత జిల్లాసదస్సును జయప్రదం చేయండి

నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలు- మహిళా సాధికారత జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి రత్నమాల అన్నారు. సోమవారం నర్సంపేట కాకతీయ కాలనీలో బిట్ర స్వప్న అధ్యక్షతన జరిగిన నర్సంపేట టౌన్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ జిల్లా కార్యదర్శి నల్లంటి రత్నమాల మాట్లాడుతూ మహిళా సాధికారత తమ లక్ష్యం అంటూ చెప్పుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, మహిళా సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధి లేదన్నారు. మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక, రంగాలలో, తమ వంతు పాత్రను నిర్వహించే క్రమంలో అనేక అడ్డంకులు ఎదుర్కొంటున్నారన్నారు. నేటికీ మహిళలు అణచివేతకు, అసమానతకు గురికావడం మనువాదం అమలు కావడమేనన్నారు.




సామాజిక రంగంలో వివక్షత తీవ్రతరమవుతున్న ఏ నేపథ్యంలో, సుప్రీం కోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి, పై సనాతన సాంప్రదాయం పేరిట ఆర్ఎస్ఎస్ కార్యకర్త .బూటు విసరడం తీవ్రమైన నేరంగా పరిగణించి వెంటనే అరెస్టు చేసి శిక్షి ంచాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగమైన మహాలక్ష్మి 2500 స్కీమును వెంటనే అమలు చేయాలన్నారు. లేని పక్షానఅ ఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా పోరాడుతుం దన్నారు. సోమవారం జరిగే జిల్లావర్క్ షాప్ లో రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి గారు హాజరవుతారన్నారు. అలాగే ముందుగా జరిగే మహిళా సాధికారత ప్రభుత్వ విధానాలు, జిల్లా సెమినార్కు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జాతీయ మహాసభల సందర్భంగా జరిగే జిల్లా వర్క్ షాపులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఫరీదా, విజయ, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధం

నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

నేడు బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధం నిర్వహించనున్నట్లు బీసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పోరాట కమిటీ వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని ఢఫోడిల్స్ హైస్కూల్ కమిటీ హాల్‌లో బీసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ బీసీ కుల సంఘాల ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ రిజర్వేషన్లకు హైకోర్టు తీర్పు ఇచ్చిన స్టే కు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు జాతీయ రహదారుల దిగ్బంధం నేడు నర్సంపేటలోని వరంగల్ రోడ్ లో గల అమరవీరుల జంక్షన్ జాతీయ రహదారి దిగ్బంధాన్ని, నర్సంపేట



పట్టణంతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కుల సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు డ్యాగల శ్రీనివాస్, మహాదేవుని జగదీష్, కొల్లూరి లక్ష్మీనారాయణ, గుంటి సంజీవ, చింతల నరేందర్, ఎలకంటి విజయ్ కుమార్, రామగిరి రవి, గట్ల నాగేశ్వరరావు ఒర్సు సాంబయ్య, చిలువేరు కొమ్మాలు, కందికొండ కుమారస్వామి, కోల వెంకటేశ్వర్లు, మద్దెల శ్రీనివాస్, దూదిమట్ల మల్లికార్జున్, వేల్పుల కన్నయ్య, లక్కర్ల రమేష్, గాండ్ల శ్రీనివాస్, ముదురుకోళ్ల రాజు, పుల్లూరి లక్ష్మీ నారాయణ, ఎంగళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడిగా సాయికృష్ణగౌడ్

చెన్నారావుపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం నూతన గ్రామ కమిటిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు చెన్నూరి రవి అధికార ప్రతినిధి వీరస్వామిల ఆధ్వర్యంలో నూతన కమిటిని ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా మేడి సాయికృష్ణగౌడ్, ఉపాధ్యక్షులుగా చెన్నూరి స్వామి, ప్రధాన కార్యదర్శిగా కందాల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ముఖ్య సలహాదారులుగా గుర్రం రవి, కోశాధికారిగా మేడి సంతోష్‌గౌడ్, కార్యదర్శిగా ఎర్ర వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య మేడి ప్రభాకర్, కత్తి స్వామిగౌడ్, తాళ్ల సమ్మయ్య, బుడిగె నాగయ్య, లింగాల రామ్‌మల్లు, ఉప్పరి స్వామి, బుడిగె వెంకన్న, చినూరి బిక్షపతి, మిరాల కుమారస్వామి, ముర్రి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# నేడు మేడారంలో మంత్రి పొంగులేటి పర్యటన

**సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టిన మేడారం టెండర్ల లొల్లికి చెక్ పెట్టనున్నారా...**

**71 కోట్ల అభివృద్ధి పనుల టెండర్ల వార్ పై మంత్రి పొంగులేటి ఏం చెప్తారని ఆసక్తిగా చూస్తున్న ప్రజలు.**



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.** మేడారంలో రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వరంగల్ ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన సందర్భంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. మేడారంలో ఉదయం11 గంటలకు సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షి ంచనున్నారు. అభివృద్ధి పనుల పరిశీలన అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించనున్నారు. ఈ క్రమంలో శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కొండా సురేఖ మధ్య శాఖలకు సంబంధించిన అంశాలపై సామాజిక మాధ్యమాలలో మేడారం టెండర్లపై వార్ అనే అంశంపై విస్తృత చర్చ జరిగిన సంగతి ప్రజలకు తెలిసింది. మేడారం టెండర్ల లొల్లి ఏఐసీసీ కార్యాలయానికి సైతం చేరిందని వినికిడి. శనివారం తెలంగాణలో హాట్ టాపిక్ గా మారిన ఈ అంశంపై ఇద్దరు మంత్రులు అధికారికంగా ఎక్కడ స్పందించిన దాఖలాలు లేవు.ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం పర్యటన అత్యంత ప్రాధాన్యత సతరించుకుంది.

# కొమరం భీం ఘన నివాళి

## పసరలో 85వ వర్ధంతి

**తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు గొంది కిరణ్.**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** కొమరం భీం 85 వ వర్ధంతి, వేడుకలను, ఆదివారం నాడు తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గోంది కిరణ్ ఆదివాసి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా, ఆదివాసి ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ కమిటీ స్టేట్ ఛైర్మన్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ ఆదివాసి హాజరై మాట్లా డుతూ,భారత రాజ్యాంగ నవనిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ నేటి, రాజ్యాంగంలో ఏ ఐదవ షెడ్యూల్ ఆరవ షెడ్యూల్ ను పొందుపరిచి హక్కుల కల్పించినారో అదే షెడ్యూల్ల్ భూభాగం రావడానికి కావడానికి ఆనాడే ఆదివాసీ సాయుధ యుద్ధ గోండు వీరుడు కృమ్ర భీమ్ దాదా ప్రత్యక్ష సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని నిజాం రాజ్యంపై ఉద్యమించాడని ఆనాటి ఉద్యమాలే అదే వాదంతో నేడు మన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న నినాదాలు అయినటువంటి నీళ్ల,నిధులు, నియామకాలు అనే విషయాన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. అదే క్రమంలో ఈ రాజ్యం పీడిత వర్గాలలో చీలికలు తెచ్చే విధంగా భూస్వామ్య వర్గాలు కుట్రలు చేస్తున్నటువంటి సందర్భంలో ఆదివాసిలు ఆదివాసి తెగలు ఉప తెగలు చైతన్యంతో అప్రమత్తంగా ఉండి మన జాతులకు అన్యాయం జరగకుండా ఉద్యమించాల్సిన అవసరం మన తుడుందెబ్బ పై బాధ్యత ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య,ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ వ్యవస్థాపక అధ్యక్షులు ధబ్బా సుధాకర్ నాయకపోడ్,మాదిగ దండోరా జాతీయ నేత దళిత రత్న అవార్డ్ గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ,తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ములుగు జిల్లా కమిటీ సభ్యులు చింత కృష్ణ, ఆదివాసీ నాయక పోడ్ దెబ్బ పొలిట్ బ్యూరో సభ్యులు బొల్లె సారయ్య,తెలంగాణ ఎరుకల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కూరాకుల సమ్మయ్య,ఎరుకల తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్ష అధికార ప్రతినిదులు దుగ్గారపు వీరభద్రమ్, సువర్ణపాక వెంకటరత్నం, చీమల శివకుమార్, చింత వెంకటేష్, చందా మహేష్ , జిల్లా కార్యదర్శులు ఈక జగ్గారావు వట్టం సురేష్ ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షులు ఎనగందుల మొగిలి మాదిగ ఏ ఎస్ యు ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాప అశోక్ ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మైపతి మీనాకుమారక్క, గ్రామ అధ్యక్షులు కేశపాక కార్తీక్ మాదిగ, తదితరులతో వందలాది మంది ఆదివాసీ లతో పాటు ప్రజలు పాల్గొనినారు.

# డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**హాస్టల్ వర్కర్స్ యూనియన్ తో వెంటనే చర్చలు జరపాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి బి సాంబశివ డిమాండ్**

**ప్రభాతవార్త ఏటూరు నాగారం అక్టోబర్ 12 :** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్, ఆశ్రమ పాఠశాల లో డైలీ వైజ్ వర్కర్లుగా పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె 31 వ రోజుకు చేరుకో గా ఇట్టి సమ్మెశిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి జిల్లా బి సాంబశివ ఆదివారం సందర్శించి సమ్మెకుపూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కర్లు గత 31 రోజులుగా సమ్మె చేస్తుంటే సమస్య పరిష్కారం చేయ కుండా నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వానికి తగదని వెంటనే వారి యొక్క ప్రధానమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం యూనియన్ నాయకులతో చర్చలు జరపాలి అని డిమాండ్ చేశారు. వేతనాలను పెంచాల్సిన ప్రభుత్వం తగ్గిస్తూ జీవో నెంబర్ 64ను తీసుకురావడం దుర్మార్గం అని అన్నారు. అర్హులైన అందరికీ టైం స్కేల్ అమలు అయ్యేటట్టుగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల ను డైలీ వేజ్ నుండి ఔట్ సోర్సింగ్ చేసే ఆలోచన విరమించుకోవాలని అన్నారు.



సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎండి దావూద్, కార్యదర్శి రత్నం రాజేందర్, రఘుపతి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి, వర్కర్ లు ఎం నాగలక్ష్మి, భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, సమ్మక్క, విజయ లక్ష్మి, రాజు, సూర్యతేజ, ఇందిరా, సుమలత, సాంబయ్య, శివకృష్ణ , జంపయ్య , నాగమణి, సారిబాబు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**భీమారం, ప్రభాతవార్త :**

వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండలం కమ్మరిపేట గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.టిపిసిసి గల్ఫ్ కన్వీనర్, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమ్మరిపేట గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించారు. బక్కచెట్టి మల్లీశ్వరి గారికి రూ. 45వేలు, అందే విజయ రూ. 15వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేసి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు రెండ్ల మధు, అంగ లింగం, బర్కం శేఖర్, ఆడువాలా రాజారెడ్డి, కోటగిరి రాజేశం, ఆడువాలా రాకేష్, బర్కం మల్లారెడ్డి, పడాల రవి, ఒల్లెం ప్రవీణ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## రాష్ట్రస్థాయి కబడ్డీలో కాటాపురం విద్యార్థులు ఘనకీర్తి

**వడ్డిరంగారావు కుమారులను సన్మానించిన గౌడ సంఘం,,**

**ఇంకా ఎదగాలని గౌడనాయ కులు ఆశీర్వదించె,,**

**భద్రాద్రికొత్తగూడెం రాష్ట్రక్రీడ లోకప్పు కైవాసం చేసుకునె,,**



**మేడారం ప్రభాతవార్త క్టో 12** పిట్టకొంచె కూతఘనం అనేవిదంగా ఈ యువకులు కబడ్డీ ఆటలో పతకాలు పండిస్తున్నారు ములుగుజిల్లాలోని తాడ్వాయి మండలం కాటాపురంకు చెందిన ఈ ఇద్దరు విద్యార్థులు కబడ్డీలోనె కాకుండా చదువులో సైతం ప్రతిభవంతులుగా నిలుస్తున్నారు, గతనెలలో భద్రాద్రికొత్తగూడెంలో నిర్వహించిన కబడ్డి 17 ఏండ్ల విభాగంలో వడ్లకొండ రాంచరణ్,,లక్ష్మణ్ తేజాలు తనసత్తాచాటి ఎదుటిటీములపై గెలుపొందారు. రాష్ట్రంలోని ఎనిమిదిజిల్లాలకు చెందిన 16 హైస్కూల్స్ లకు చెందిన టీములు పాల్గొన్నాయి. క్రీడలో తలపడిన ఎదుటిటీములను చిత్తు, చిత్తుగా ఈవిద్యార్థులు ఆడే టీము విజయ దుందుబీ మోగించారు. చిన్నవయస్సులో ఉన్నప్పటికి అత్యంతప్రతిభను చాటడం అందరిని అబ్బురపరచింది. కాటాపురంలోని గౌడసంఘం కులదైవం గుడివద్ద అ ఇద్దరు అన్నదమ్ములను సన్మానించారు ఈ సందర్భంగా గౌడసంఘం జిల్లా అద్యక్షులు చిన్నపులినర్సయ్య మాట్లాడారు పేదకుటుంబంలో జన్మించిన ఈ ఇద్దరు యువకులు ఇంకా పైస్థాయికి ఎదగాలని కోరారు, పెద్దమనిషిగా పెద్దపులి నర్సయ్య హాజరయ్యారు. గౌడసంఘం సబ్యులు గ్రామకమిటి పెద్ద గద్దంశ్రీదర్, చిన్నపులిరవి, బెల్లంకొండనరేష్, గద్దంకిరణ్ కుమార్, వడ్లకొండ నర్సయ్య, ఊరుకొండస్వామి, రంగుసత్యం, గండుబిక్షపతి,, పాలకుర్తిరవి,, గద్దుసాయి తదితరులు అందరికి స్వీట్లుపంపిణి చేశారు.

## మైదాసు లింగం దంపతులకు ఘన సన్మానం

**ఆదర్శప్రాయమైన అన్యోన్య దాంపత్యం**



**భీమారం, ప్రభాతవార్త :** శతాధిక వృద్ధుడైన తమ సంఘ పెద్దను, వారి ధర్మపత్నిని మున్నూరుకాపు సంఘం సభ్యులు అభి నంద నతో సన్మానించి ఆదర్శంగా నిలిచారు. భీమారం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన మైదాసు లింగం వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆదివారం రోజున మున్నూరు కాపు సంఘ సభ్యులు ఆయనను, వారి సతీమణిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ వందేళ్లు నిండిన మైదాసు లింగం, దశాబ్దాలుగా వారి దంపతుల మధ్య ఉన్న అన్యోన్యత నేటి తరానికి ఆదర్శనీయమని కొనియాడారు. వారి సుదీర్ఘ, సంతోషకరమైన దాంపత్య జీవితం ఎందరికో స్ఫూర్తినిస్తుందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు అధ్యక్షులు మామిడి తిరుమల్, ఉపాధ్యక్షులు కళ్లెం వెంకటి, కార్యవర్గ సభ్యులు మామిడి శ్రీనివాస్, మామిడి గోవర్ధన్, రాజేశం, పురాణపు రమేష్, గోనె రాజేశం, సంకుల ప్రవీణ్, కళ్లెం విక్రమ్, మామిడి రాజు, మైదాసు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### ఎమ్మెల్యే వేముల వీరేశం .....

**ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 12** రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ ఆదివారం నాడు కేతేపల్లి, ఇను పాముల, మండలంలో ని కొత్తపేట, కాసానగోడు, గుడివాడ, ఇప్పల గూడెం, కొర్లపాహడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు మార్కెట్ కు తెచ్చిన ప్రతి ధాన్యపు గింజను త్వరగా కోనుగోలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయా రాష్ట్రా ల్లో పోల్చుకుంటే మన రాష్ట్రంలో పండిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసేది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



ఒక్కటే, రైతులు దళారులను బారిన పడకుండా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట పుల్లయ్య, బొజ్జ సుందర్, బత్తుల సంజీవరెడ్డి, దయాకర్ రెడ్డి, అధికారులు నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిజాం ప్రభువు చేతిలో చనిపోయిన విద్యార్థులకు స్థూపాలు ఏర్పాటు

### మాజీ మంత్రి హనుమంతరావు....!!



**ప్రభాతవార్త శాలిగౌరారం అక్టోబర్ 12** నల్గొండ జిల్లా శాలి గౌరారం మండలం వల్లాల గ్రామంలో 15/08/1948 లో జాతీయ జెండా ఎగుర వేసినందుకు ఆనాటి నిజాం ప్రభువు రజాకార్లు విద్యార్థినిలను కిరాతకంగా అందరూ చూస్తుండగా చంపారు ఈవిషయము తెలుసుకుని వెంటనే మాజీ పీసీసీ అధ్యక్షుడు, మాజీ మంత్రి అనుమంత రావు వల్లలకు స్తూపము ఏర్పాటు చేసి ఆవిష్కరణ రోజు మాజీ మంత్రి జానారెడ్డి, బాధిత పది కుటుంబా లకు వారికి అయిదు లక్షలు ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించారు. అట్టి డబ్బులను ఈరోజు ఒక కుటుంబానికి యాభై వేలు చొప్పున ఇస్తామని చెప్పి ఈరోజు మాజీ మంత్రి అనుమంత రావు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, నల్గొండ డి సి సి ప్రెసిడెంట్ ఎంఎల్ సి శెంకరనాయక్ , ఎం ఎల్ సి అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్యే ఎల్ .ఏ గోనె ప్రకాశరావు, ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దండ అశోక్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు సమరం రెడ్డి, మాజీ సర్పంచులు ఇంతియాజ్, భూపతి వెంకన్న, మాజీ ఎంపీటీసీలు నోముల జనార్దన్, రామలింగయ్య, నోముల రవి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్స్ డే బిషప్ దంపతులకు ఘన సన్మానం

### ప్రభాతవార్త కేతేపల్లి అక్టోబర్ 12

పాస్టర్స్ డే దినోత్సవం సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా లకు ఆదివారం వివిధ గ్రామాల పాస్టర్లు ఆయా సంఘాల క్రైస్తవ సోదరులు శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిషప్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండవ ఆదివారం రోజున పాస్టర్ అప్రిసియేషన్ డే గా జరుపుకుంటారని చెప్పారు. ప్రపంచం లోని ప్రతి దైవజనులందరికి పాస్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. దేవుని సువార్త పరిచర్య ప్రారంభించి నిందలు అవమానాలు భరించి ఆకలి దుఃఖము ముఖములో కనబడకుండా నిత్యము దేవుని రాజ్య సువార్త ను ప్రకటించే పాస్టర్లు ఉన్నారని పేర్కొన్నారు. నిత్య జీవములోనికి అనేకమందిని నడుపుతూ సంగాలు గ్రామాల కోసం, మన కుటుంబం రాష్టం, దేశం, ప్రజలందరి రక్షణ కొరకు



నిత్యము ప్రార్థిస్తూ ఆధ్యాత్మికంగా, ఆత్మీయంగా బలపరిచిన ఆత్మీయ తల్లి దండ్రులను సన్మానించడం ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిషప్ తో పాటు ఆయా గ్రామాల చెందిన పాస్టర్లు మొలుగురు రూబెన్, కమలమ్మ ,కొండేటి లాజర్, ఇస్తేరమ్మ ,కొమ్ము హోసన్నా బాణాల సైమన్, లను సన్మానించారు. కార్యక్రమం లో యడవెల్లి యేసుపాదం, సురేష్, మిర్యాల కళింగ రెడ్డి, పేతురు, బాబు, కిరణ్, సుధాకర్, భాస్కర్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండలం మేదర సంఘం ఎన్నికలు

### చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలో మేదరి సంఘం ఎన్నికలు జిల్లా అధ్యక్షుడు మధిర రవీందర్ రాష్ట్ర కార్యనిర్వాహణ అధ్యక్షుడు అలిపి రెడ్డి లచ్చయ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ కుల రాజనర్సు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా ఎన్నికల కన్వీనర్ మొలుమూరి రమేష్ ఎన్నికలు నిర్వహించారు మండల అధ్యక్షునిగా పెల్లి సురేందర్ ప్రధాన కార్యదర్శిగా బొమ్మిడి శ్రీనివాస్ కోశాధికారిగా బొమ్మిడి తిరుపతి ప్రచార కార్యదర్శిగా కనికరపు శంకరయ్య గౌరవ అధ్యక్షునిగా మధిర లచ్చయ్య ఎన్నిక అయ్యారని ప్రకటించడమైనది నూతన మండల అధ్యక్షుడు పిల్లి సురేందర్ మాట్లాడుతూ మేదరి బంధు వులను సంఘటితం చేస్తానని హామీ ఇచ్చారు నా ఎన్నికకు సహ కరించిన మండల మేదరి బంధువులకి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంలో చొప్పదండి పట్టణ అధ్యక్షునిగా మొలుమూరు అశోకు ను ప్రకటించారు

# క్రీడల్లో వీణ దరి విద్యార్థికి బంగారు పతకం

### చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి పట్టణంలోని వీణ దరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి క్రీడారంగంలో రాణించి అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు ఏం మేరకు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సబ్ జూనియర్ బాలికల విభాగంలో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి బి సిరివెన్నెల క్రీడార రంగంలో రాణించి బంగారు పథకాన్ని కైవసం చేసుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాకేష్ ట్రస్మ నాయకులు తిప్పర్తి శ్రీనివాస్ పాఠశాల ఇన్చార్జి ప్రవీణ్ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు అలాగే పాఠశాల పిఈటి శ్రీకాంతును అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో అత్యున్నత శిక్షణ ఇచ్చి ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు



# ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ జన్మదిన వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త,** జువ్వడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తిప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని పలువురు కాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయకులు కడారి శంకర్ మావురం రాములు మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప శ్యామ్ కునమల్ల రాజశేఖర్ కొత్తూరు శంకర్ పురం రాజేశం సిహెచ్ శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# ఘనంగా సూది రెడ్డి జన్మదిన వేడుకలు

### నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 12



నార్కెట్పల్లి మండలం మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూది రెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బెల్లి సందీప్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు అందరూ కలిసికట్టుగా పనిచేసే పార్టీ నాయకులను గెలి పించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు తాజా మాజీ సర్పంచ్ మాల్గా బాలకృష్ణ, తొండ్లయి మాజీ ఉప సర్పంచ్ చింతా సుధాకర్, చిట్యాల రవిచంద్ర, పంజాల రామ లింగం, బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు వడ్డేపల్లి నాగరాజు, ఎస్ కే. జానీ, మంద రవి, మచ్చ నరేష్, చింత విక్రమ్, చింత మహేష్,, చింత శంకర్, జెట్టి వెంకట్ చింత సుధాకర్, మేడి స్వామి, గణేశ్ పాల్గొన్నారు.

# అన్నదానంతో పుట్టినరోజు వేడుకలు

### నార్కెట్ పల్లి, ప్రభాతవార్త అక్టోబర్ 12

తజా మాజీ నార్కెట్ పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి పుట్టినరోజున తన ముఖ్యనేతలు తనమీద అభిమానంతో నిరుపేదలకు, నిస్సహాయులకు, బిక్షాటన చేసేవారికి 100మంది మనం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అన్న దానం జరిపించారు. ఈ సందర్భంగా నాయకులు రవిచంద్ర మాటాడుతూ ఈ సందర్భంగా సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఎంపీపీ గా వున్నపుడు నిరుపేదలకు ఎన్నో మంచి పనులు చేసారు, పేదల పక్షాన నిలపడిన నాయకుడు నరేందర్ రెడ్డి, అతని పుట్టినరోజున మనం స్వచ్ఛంద సంస్థ లో అన్నదానం జరిపించటం చాలా సంతోషంగా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో చిట్యాల రవిచంద్ర, వడ్డేపల్లి నాగరాజు, ఎస్ కే. జానీ, భాషపాక, పెరమళ్ళ రవి మల్లేష్, జిట్టా శంకర్, మంద రవి, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొండగట్టు అంజన్న ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

### మల్యాల, ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో భక్తులు వివిధ కానుకల రూపేనా హుండీలలో సమర్పించిన ఆదాయాన్ని ఈనెల 13 సోమవారం ఆలయంలోని హుండీలను విప్పి ఆదాయం లెక్కింపు చేయనున్నట్లు కొండగట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి లక్ష్మీ కాంతరావు తెలిపారు,




## గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదు

పరకాల అక్టోబర్ 12 (ప్రభాత వార్త)

స్థానిక సంస్థల ఎన్నికల బీసీలకు 42 శాతంపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు అన్యాయం జరిగిందని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ రజాక్ ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. బీసీల మనోభావాలతో రాజకీయం చేసేందుకు బీఆర్ఎస్, బీజేపీ డ్రామా చేస్తున్నారని విమర్శించారు, కులగణన బీసీ బిల్లును గవర్నర్ రాష్ట్రపతి దగ్గర బ్రేక్ వేసింది బీజేపీ కుట్ర అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీసీలకు న్యాయం చేయడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్సు పై ఇప్పటిదాకా గవర్నర్ సంతకం పెట్టకుండా తాత్సారం చేస్తే.. విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. స్వాతంత్రం వచ్చిన ప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకు ంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ, బీజేపీ నేతలు మాత్రం బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారని, బీజేపీ నేతలు బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బీజేపీ అనడం విడ్డూరంగా ఉందన్నారు.



## ఘనంగా కామ్రేడ్ బి.ఆర్.భగవాన్ దాస్ 22 వ వర్ధంతిపాల్గొన్న

### డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, ఎమ్మెల్యే నాయిని

అక్టోబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ప్రముఖ కమ్యూనిస్ట్ నేత కామ్రేడ్ బి.ఆర్.భగవాన్ దాస్ 22వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హన్మకొండలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు..ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎస్. ఆర్. ఎస్. పి ప్రాజెక్ట్ రావడంలో పోరాడిన మహనీయుడు అని మాజీ డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావులుఅన్నారు..వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కడియం శ్రీహరి మాట్లాడుతూ 1987 రాజకీయల్లోకి వచ్చిన కొత్తలో ఒక అండగా..అన్నగా అనేక సలహాలు,సూచనలు చేశారని గుర్తుచేసుకున్నారు..ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎస్సారెస్పీ ద్వారా నీళ్ల రావాలంటే పోచంపాడు ప్రాజెక్టు మాత్రమే శరణ్యమని ఎస్సారెస్పీ ప్రాజెక్టు సాధనకు పోరాటం చేశారని తెలిపారు..వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తో పాటుగా ఆజంజాహి మిల్లు పరిరక్షణ పోరాటం.,ఖాజీపేట లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేసిన ఘనత బి. ఆర్ భగవాన్ దాస్ కే



దక్కుతుందని నాయిని తెలిపారు...కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సహాయకార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ..బడుగు బలహీనవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి తో పాటుగా పోరాటాలు చేశారని అన్నారు..బీడి, హమాలీ, గీత, టైలర్, ఆటోరిక్షా, సినిమా, భూనిర్వాసిత కార్మికులకు, ప్రజలతరపున నిరంతరం అండగా ఉద్యమాన్ని చేశారని కొనియాడారు..కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో పాటుగా కార్పొరేటర్ శ్రీమాన్, మాజీకార్పొరేటర్లు..జోరుక రమేశ్, స్వామి, చరణ్, సిపిఐ నేతలు జ్యోతి, కరుణాకర్, బుద్ధభవన్ డెవలప్ కమిటీ సభ్యులు, భగవాన్ దాస్ కుటుంబ సభ్యులు డాక్టర్ రాజసిద్దార్ధ, బి.ఆర్.లెనిన్, అంబేద్కర్...తదితరులు పాల్గొన్నారు..

## 14న రాష్ట్ర బంద్ ను విజయవంతంచేయాలి

జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టురమేష్ గౌడ్

అక్టోబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

ప్రభుత్వనిర్లక్ష్యం హైకోర్టు తీర్పుకునిరసనగాజాతీయ బీసీసంక్షేమసంఘం ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్రం బీసీ బంద్ కి ప్రజలు పూర్తి మద్దతు ఇవ్వాలని జాతీయ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టు రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. 14 .10. 2025 రోజున స్వచ్ఛందంగా రాజకీయాలకి , కులాలకతీతంగా పాల్గొని 42 శాతం బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్లకు మీ సంపూర్ణ మద్దతునివ్వాలని కోరుతన్నాము. ..రేవంత్ రెడ్డిబీసీ రిజర్వేషన్లడ్రామా బైటపడింది గతంలో రాష్ట్రాలు కులాలవారీగా రిజర్వేషన్లుఅడిగితే జైలులోపెట్టాలన్న రేవంత్ రెడ్డినేడనేగా బీసీల..కోసం పోరాడుతున్నాంఅంటే పంచతంత్రంలోని " జిత్తులమారినక్క " కథగుర్తుకుతెస్తుంది, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయంతో అగ్రకులాలు ఒకవైపు రేవంత్‌పై విమర్శలు గుప్పిస్తుండగా, ఇప్పుడు ఈ కోర్టు డ్రామా చూసి బీసీ వర్గాలు కూడా ఇది అంతా సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాజకీయ నాటకామే అనిపిస్తోంది రాష్ట్రంలో బీసీలందరూ ఏకతాటిపై ఉండి14న రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలెనని కోరారు.

## ఆర్టీసీ ఎండిని కలిసిన ఎస్సీ ఎస్టీ సంక్షేమ కమిటీ

పరకాల అక్టోబర్ 12 (ప్రభాత వార్త )




ఆర్టీసీ ఎండి నాగిరెడ్డిని పరకాల డిపో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంక్షేమ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఆదివారం వరంగల్ రీజినల్ కార్యాలయంలో ప్రగతి చక్రం పురస్కారాల ప్రధానోత్సవంలో పాల్గొనేందుకు తొలి సారి వచ్చిన ఎండి నాగిరెడ్డి ని పరకాల ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ నాయక్, కార్యదర్శి ఈ ఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మొక్కను అందజేశారు. ఈ మేరకు ఎండికి ఆర్టీసీ కార్మికుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఆర్టీసీకి అధిక లాభాలు వచ్చేందుకు డ్రైవర్లు, కండక్టర్లు, ఉద్యోగులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని, ఆర్టీసీ అంటేనే ప్రజాసేవ అందివచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆదాయాన్ని పెంచి,ఇంధనాన్ని పొదుపుగా వాడాలని, ప్రయాణికులకు మెరుగైన సేవలందించాలని సూచించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజినల్ అధ్యక్షుడు దేవేందర్, రీజినల్ కార్యదర్శి కే నాగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ ఎస్ కుమార్,జోనల్ నాయకులు, పరకాల డిపో నాయకులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో చుక్కలు

అక్టోబర్ 12 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)



మడి కొండ , టేకులగూడెం గ్రామంలో ఐదేళ్ల లోపు వారికి పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో 64డివిజన్ కార్పొరేటర్,ఆవాల.రాధిక రెడ్డి పాల్గొని పల్స్ పోలియోచుక్కలపై మాట్లాడుతూ.పల్స్ పోలియో అనేది భారత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ పోలియో వైరస్‌కు వ్యతిరేకంగా టీకాలు వేయడం ద్వారాభారతదేశంలో పోలియోమైలిటిస్ (పోలియో)ను,నిర్మూలించడానికి ఏర్పాటు చేసిన ఒక రోగనిరోధక ప్రచారం.ఈప్రాజెక్ట్ పెద్దఎత్తున,పల్స్ టీకా,కార్యక్రమం,పోలియోమైలిటిస్ కేసుల పర్యవేక్షణ ద్వారాపోలియోతో పోరాడుతుంది.పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ (పి.పి.ఐ) భారతదేశంలోని ప్రతి వ్యక్తికి టీకాలు వేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మెరుగైన సామాజిక సమీకరణ ప్రణాళిక ద్వారా మారుమూల ప్రాంతాల పిల్లలను కూడా చేరుకోవాలనిఇదిఆశిస్తోంది.ఒక్క బిడ్డ కూడా టీకాలు వేయడంమానేయకూడదు,పోలియో వచ్చే అవకాశం లేకుండాచేయాలి.అక్యూట్ ఫ్లాసిడ్ పక్షవాతం ( ఏ.ఎఫ్.పి) కేసులను సకాలంలో నివేదించాలి,వాటి మల నమూనాలను 14 రోజుల్లోపు సేకరించాలి. వ్యాప్తి ప్రతిస్పందన రోగనిరోధకత (ఓ.ఆర్.ఐ) వీలైనంత త్వరగా నిర్వహించాలి. ఉన్నత స్థాయి నిఘానునిర్వహించడం.పోలియో అదృశ్యమైన చోట మంచి మాప్అప్ ఆపరేషన్ల పనితీరు.అన్నారు.ఈ కార్యక్రమంలో,బి.కోమల (హెచ్.ఆర్),ఆశ వర్కర్స్ ,మాతంగి .స్వరూప,పొడ శెట్టి.సౌందర్య,అంగన్వాడిటీచర్ ఏ.రాజేశ్వరి,(ఆర్.పి)సందెల.లలిత,పి.రమేష్ మాతంగి.వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుల నియామకాల్లో జనాభా ప్రాతిపదికన బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

ప్రభాతవార్త సుబేదారి:



వరంగల్ ఉమ్మడి జిల్లాలో 3 జిల్లాల అధ్యక్షులు బీసీలకు కేటాయించాలి..బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్.. టీపీసీసీ త్వరలో చేపట్టబోయే డీసీసీ అధ్యక్షుల నియామకాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం సముచిత స్థానం కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సార్వత్రిక ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన బీసీ డిక్లరేషన్ ను అమలు చేసే దశలో భాగంగా సంస్థాగతంగా నిర్వహించబోయే కాంగ్రెస్ పార్టీ పదవులను కూడా బీసీలకు జనాభా దామాషా ప్రకారం కేటాయించాలన్నారు. రాష్ట్రంలో 33 జిల్లాలలో నియమించబోయే డీసీసీ అధ్యక్ష పదవులలో బీసీల జనాభా దామాషా ప్రకారం 17 జిల్లాల డీసీసీ అధ్యక్ష పదవులను బీసీలకు కేటాయించాలని, అదేవిధంగా, వరంగల్ ఉమ్మడి 6 జిల్లాల్లో 3 డీసీసీ అధ్యక్ష పదవులను బీసీలకు కేటాయించి, బీసీలకు సముచిత స్థానం కల్పించి, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ టీపీసీసీని కోరారు.

## మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకోవాలి

పరకాల, అక్టోబర్ 12 (ప్రభాత వార్త)



పరకాల ఎక్సైజ్ పరిధిలోని డిసెంబర్ 2025 నుంచి 30 నవంబర్ 2027 వరకు మద్యం షాపుల నిర్వాహణకు దరఖాస్తు చేసుకోవాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తాతజీ ఒక ప్రకటనలో కోరారు. పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఉన్న 20మద్యం షాపులకు గానూ అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 18వ తేదీ వరకు రూ.3 లక్షలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన చెప్పారు. పరకాల ఎక్సైజ్ పరిధిలో ఉన్న 20 మద్యం షాపులకు గానూ ఇప్పటి వరకు 14 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తుదారులు 21 సంవత్సరాలకు పైగా వయస్సు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు రుసుము తిరిగి ఇవ్వబడదని, ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన చేసుకోవచ్చని చెప్పారు. మరిన్ని వివరాల కోసం 8712659017 నెంబర్లకు ఫోన్ చేయాలని సీఐ తాతజీ కోరారు.

## చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ సాధిస్తాం

బిసి సంఘం రాష్ట్ర నాయకుడు నేరెళ్ల విజయ్ కుమార్

పరకాల అక్టోబర్ 12 ( ప్రభాత వార్త)

చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తితో బిసి 42 శాతం రిజర్వేషన్ సాధిస్తామని బిసి సంఘం రాష్ట్ర నాయకుడు నేరెళ్ల విజయ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు విషయంలో అగ్రవర్ణ నాయకులు అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నామని, రానున్న స్థానిక ఎన్నికలలో అగ్రవర్ణ నాయకులను ఓడించి తగిన గుణపాఠం చెప్పుతామని హెచ్చరించారు. బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని.. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# కొత్తకోట రచనలు సామాజిక మార్పు కలిగిస్తాయి

## కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్

**వరంగల్ క్రైం అక్టోబర్ 12 ప్రభాతవార్త**

కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచనలు సామాజికంగా మార్పు కలిగించే విధంగా వున్నాయని కేంద్ర సాహితీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ తెలిపారు. మిత్ర మండలి అధ్వర్యంలో విశ్రాంత ఐపిఎస్ అధికారి కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచించిన "పుంజు తోక" సంపుటి అవిష్కరణ సభను ఆదివారం హన్మకొండలోని వాగ్దేవి కళాశాలలో సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొని కొత్తకోండ శ్రీనివాస్ రెడ్డి రచించిన "పుంజు తోక" సంపుటిని అవిష్కరించారు. ఈ సందర్భంగా అచార్య బన్న అయిలయ్య, నాగిళ్ళ రామశాస్త్రి, వి.ఆర్ విద్యార్థి పుంజు తోక సంపుటిలోని కవితలపై వారి వారి అభిప్రాయాలను వ్యక్త పరిచారు. కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి రచించిన




"పుంజు తోక" సంపుటిలోని సామాజిక స్ఫూర్తి కలిగించే రీతిలో అభ్యుదయ రచనలుగా వున్నాయని అందుకే శ్రీనివాస్ రెడ్డిని అభ్యుద కవిగా భావిస్తున్నానని తెలిపారు. తాను సుధీర్ఘ కాలం పోలీస్ శాఖలో పనిచేసిన తన గురించి ఈ సంపుటిలో ప్రస్తావించకపోవడం గమనార్హమని అన్నారు. ఈ సంపుటి పూర్తిగా నవరసాలతో కూడి ఉందని, పోలీసులను కూడా చులకనగా చూడవద్దని, వారుసైతం ప్రాణత్యాగాలు చేస్తూ దేశ సేవ చేస్తున్నవారే అంటూ సంపుటిలో కొత్తకోట చక్కగా వివరించడం జరిగిందన్నారు. అనంతరం కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ప్రత్యేక అనుభూతులను మిగిల్చిందని ఇక్కడ ట్రైనింగ్ ఏఎస్పీగా పనిచేయడంతో పాటు, ఇదే జిల్లా ఏస్పీగా పనిచేసే భాగ్యం తనకు కలిగిందని అన్నారు. విద్యార్థి దశ నుండి కవితలు రాయడం అలవాటని, నేను వ్రాసిన కొన్ని అనాడే ప్రచురితం అయ్యాయని, పోలీస్ అధికారి అయ్యాక నా అనుభవాలను కేవలం నావరకు మాత్రమే పుస్తకంలో వ్రాసుకునే వాడినని ఈ పుస్తకం రాయడంలో ఎంతో మంది స్ఫూర్తి నిచ్చారాని తెలిపారు. వరంగల్ సాహిత్యవేత్త మల్యాల మనోహర్ రావు, ట్రైటె సిటికి చెందిన సాహిత్యవేత్తలతో పాటు, పోలీస్ అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.




## దళారులకు పత్తిని అమ్మవద్దు

### మార్కెట్ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి

**భీమదేవరపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



దళారులకు పత్తి అమ్మ వద్దని మార్కెట్ వైస్ చైర్మన్ బొక్కల స్రవంతి రైతులను కోరారు. ఆదివారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ రైతులు కష్ట నష్టాలకు ఎదుర్కొని పెట్టుబడి పెట్టి రైతులు పండించిన పంటలు దళారులకు అమ్మ వద్దని, సిసిఐ నిర్ణయించిన మద్దతు ధరకే, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సెంటర్లకే విక్రయించాలని రైతులను కోరారు. దళారులకు తక్కువ ధరకు అమ్మి రైతులు నష్టాన్ని ఎదుర్కోవద్దని అన్నారు.

# డిసిసి రేసులో పిప్పాల రాజేందర్..!

**-పార్టీ బలోపేతం కోసం నిస్వార్థంగా పని చేస్తున్న పిప్పాల**

**-2008నుండి 2014వరకు యూత్ కాంగ్రెస్‌లో సేవలు**

**-2021లో కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం**

**-ఎమ్మెల్యే గండ్రకు వీర విధేయుడిగా గుర్తింపు**

**-గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయాలని విజ్ఞప్తి**

**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బరిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ బరిలో ఉన్నట్లు ప్రకటించారు. ఈమేరకు ఆయన అభ్యర్థిత్వాన్ని పార్టీ పెద్దలకు సమర్పించాడు. అదేవిధంగా నిబద్ధత కార్యకర్తలు, నాయకులు, పెద్దల ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు, అభిప్రాయాలకు న్యాయం చేయాలని, పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి



చేయాలన్న సంకల్పంతో నిర్ణయం తీసుకున్నట్లు రాజేందర్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో 2008నుండి 2014వరకు యూత్ కాంగ్రెస్ పని చేసి సేవలందించడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుగా పని చేస్తున్న క్రమంలో 2021లో పార్టీ గుర్తించి భూపాలపల్లి కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించిందని తెలిపారు.



పార్టీకి సేవ చేస్తున్న తరుణంలో ప్రతిపక్షాలు చాలా కేసులు పెట్టాయని తెలియజేశారు. ఆతరుణంలో ఎవరికీ కూడా బెదరకుండా పార్టీ జెండా పట్టుకున్న కార్యకర్తలకు మద్దతుగా నిలిచినట్లు తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి, అప్పటి పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో భూపాలపల్లిలో నిర్వహించిన పాదయాత్రలో, బహిరంగ సభలో అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే గుడ్డు, టమాటాల దాడి చేయించినప్పుడు అడ్డుకోవడం జరిగిందని తెలియజేశారు. అట్టి సంఘటన తర్వాత నాపై రెండు తప్పుడు అక్రమ కేసులు బనాయించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ వరకు అనేక సేవలు, పనులు చేసిన అనుభవం ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల పట్ల గాఢమైన నమ్మకం ఉందని ప్రకటించారు. పార్టీని గ్రామ స్థాయిలో నుండి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేసి, యువత, మహిళలు, కార్మికులు, రైతులతో సహ అన్ని వర్గాలను పార్టీలో చేర్చడం ద్వారా తిరిగి కాంగ్రెస్ ప్రభావాన్ని నెలకొల్పేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలనే సంకల్పంతో డిసిసి అధ్యక్ష రేసులో ఉన్నట్లు ప్రకటించారు. ఇట్టి బాధ్యతను నాపై వేయాలని కోరుతూ, జిల్లా నిబద్ధత కార్యకర్తలు, నాయకులు, పెద్దల ఆశీర్వాదం ఉండాలని కోరుతున్నట్లు ప్రకటించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వీరవిధేయుడిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆశీర్వాదం ఉండాలని కోరారు. కావున జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్యపరంగా పరిశీలించి, తగి మద్ధతును ఇవ్వాలని కోరుతున్నట్లు ప్రకటించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో

**భీమదేవరపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఆసుపత్రుల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం రోజున మండల పరిధిలోని ముల్కనూర్ వంగర ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమం డిప్యూటీ డి ఎంహెచ్ వో విజయ్ కుమార్ హాజరై ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, వంగర ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రుబీనా డాక్టర్ రెహమాన్ సూపర్వైజర్, ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**అక్టోబర్ 12, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. హనుమకొండ లోని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివాసానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, తదితరులతో కలిసి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులను రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అంతకుముందు రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## ధర్మసాగర్ మండలంలో విజయవంతంగా పల్స్ పోలియో

**ధర్మసాగర్ అక్టోబర్ 12 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకొని ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి బి అరుణ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో 23 బూత్ లను ఒక మొబైల్ టీం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక బూతును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య కేంద్ర ఆరోగ్య అధికారి బి అరుణ మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు



జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుండి5 సంవత్సరాల లోపు గల ఈమండలంలోని పలు గ్రామాల్లో గల 4215 మంది పిల్లలకు ఆరోగ్య సిబ్బంది పోలియో చుక్కలు వేశారనీ అక్టోబర్ 12,13,14 తేదీల్లో జరుగు ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో డోర్ టు డోర్ తిరిగి పిల్లల తల్లిదండ్రులను మొబిలైజ్ చేసి మిగిలిన పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని ధర్మసాగర్ మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైందని అన్నారు. మండలంలో జరిగిన ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సందర్శించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ రామ్మోహన్ రావు సులోచన ప్రసన్న కుమారి నర్సింగ్ ఆఫీసర్స్ రామేశ్వరి రాజ్యలక్ష్మి శ్ర హెల్త్ అసిస్టెంట్ మెయిల్ అండ్ ఫిమేల్ ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిపై మమకారం.. సేవల్లో ఆదర్శం ఈ ఆదర్శవైద్యులు..!

**- వైకల్యం వృత్తికి అడ్డుకాదని నిరూపించిన వైద్యులు**

**- ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజలకు సేవే వీరి లక్ష్యం**

**- ప్రజల మన్ననలు పొందుతున్న వైద్యులు రాములు, సిద్దిసుదర్శన్‌రెడ్డి**

**బచ్చన్నపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :**

వైద్యం వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో వైద్యంఅందని ద్రాక్షలా మారిన నేటి సమాజంలో కొంతమంది వైద్యులు ఉచితంగా ప్రజలకు వైద్యసేవలు అందిస్తూ అందరితో శెభాష్ అనిపించుకుంటున్నారు..... చిన్నతనంలోనే పలు కారణాల వలన వైకల్యం పొంది నిరాశ చెందకుండా పట్టుదలతో సాధించి వైద్యవృత్తిలో స్థిరపడి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్న డాక్టర్ రాము, డాక్టర్ సిద్దిసుదర్శన్ రెడ్డిలు నిస్వార్ధసేవ చేసే వైద్యులుగా ఆదర్శంగా నిలుస్తున్నారు. వైద్యులు అనుక్షణం రోగులసేవలో తరిస్తూ, వారి శారీరక, మానసిక స్థైర్యాన్ని పెంపొందించడానికి తపిస్తుంటారు. నిస్వార్థ సేవ, వైద్య సేవను వ్యాపారంగా కాకుండా, సేవా భావంతో చేపట్టారు. ఎంతోఅంకితభావంతో రోగులకు సేవ చేయడంలో శారీరక, మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తున్నారు. రోగిపట్ల దయ, నమ్మకంతో రోగులకు ఓదార్పునిచ్చి, వారికి మీపై నమ్మకం కలిగేలా చేస్తున్నారు. ఈ డాక్టర్లు ఇద్దరూ వైద్య వృత్తిపై అభిరుచి, నిబద్ధత ఉన్నారు. కేవలం జీవనోపాధి కోసం ఈ వృత్తిలో ప్రవేశించలేదు.... సమాజసేవతో వృత్తి పురోగతి కోసం కృషి చేస్తున్నారు.... డాక్టర్ సంగీ రాములు.. డాక్టర్ సిద్దిసుదర్శన్‌రెడ్డిలు... వారి గురించి మరికొన్ని వివరాలు తెలుసుకుందాం....



**- డాక్టర్ సంగీరాములు ( గ్రామం: గుమ్మడవెల్లి, మండలం లింగాలఘణపురం)**

జనగామ జిల్లా లింగలఘణపురం మండలం గుమ్మడవెల్లి గ్రామాంలో సంగీరాములు జన్మించారు. వీరికి నాలుగేళ్ల





వయసులో అప్పుడు ఎడమకాలికి పోలియోవ్యాధి సోకి కాలు చచ్చుపడి వైకల్యం పొందారు. ప్రాథమిక విద్యా అంతాకూడా 1 నుండి 7 వరకు (1995 నుండి 2002 వరకు) గుమ్మడవెల్లి గ్రామంలోనే చదువు సాగించారు. అనంతరం 2002లో గురుకులం పరీక్షరాసి అందులో సీటు వచ్చింది. ఏప్రిల్/టీజీఆర్ఎస్ వెల్దెర్ (బాలురు ) (2002 నుండి 2005 వరకు) 8 నుండి 10 వ వరకు మడికొండ గ్రామంలో చదివారు. ఇంటర్మీడియట్ విద్య ఎపిఆర్జెసి నాగార్జున సాగర్ 2005 నుండి 2007 వరకు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్‌లో ఉన్నప్పుడు డాక్టర్ కావడానికి బీజం పడిందన్నారు. మా ఊరి నుంచి ఇప్పటికే ఒక డాక్టర్ వున్నారు. సర్ పేరు డాక్టర్ ఎల్. రాజిరెడ్డి ఎంఎస్ ఆర్థో, కాగా, నేను డాక్టర్ కావడానికి డాక్టర్ రాజిరెడ్డి సర్ తోపాటు తల్లిదండ్రులు, కుటుంబం ఒక స్ఫూర్తి, ప్రేరణ అన్నారు. అలాగే నాకు విద్యను బోదించిన గురువులు సపోర్ట్‌తో మెడికల్ సీట్ సాధించానని తెలిపారు. 2008లో ప్రభుత్వ వైద్య కళాశాల, అనంతపురంలో ఎంబిబిఎస్ సీటు వచ్చిందని, 2008, ఆగస్టు 1వ వైద్య కళాశాలలో చేరారు. 2008 నుండి 2014వరకు ఎంబిబిఎస్ పూర్తి చేసినట్లు, తరువత ఒక 2 లేదా 3పీజి కి ప్రిపేర్ అయి నా ప్రయత్నం చేశానని, కానీ నాకు అనుకున్న దాంట్లో సీట్ రాలేదన్నారు. కాబట్టి 2018లో కాంట్రాక్ట్ సర్వీస్ కాస్త ప్రభుత్వరంగంలో చేరినట్లు... ఆది కమ్యూనిస్టు హెల్త్ సెంటర్ చేర్యాలలో ప్రభుత్వ ఆసుపత్రిలో 5సంవత్సరాల పని చేశానని, 2018 నుండి 2022 డిసెంబర్ వరకు చేసినట్లు తెలిపారు. తరువాత సర్వీస్ పాయింట్‌లలో 2022, డిసెంబర్ 31వ తేదీ రెగ్యులర్ అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇచ్చారన్నారు. 2022 నవంబర్ నుంచి కమ్యూనిస్టు హెల్త్ సెంటర్ బచ్చన్నపేటలో ఇప్పటి వరకు డాక్టర్‌గా చేస్తున్నట్లు తెలిపారు.

**- డాక్టర్ సిద్ధి సుదర్శన్‌రెడ్డి..:**

డాక్టర్ సిద్ధి సుదర్శన్ రెడ్డి జన్మస్థలం గుంటూరు.... హైదరాబాద్ చదువుకున్నాను.. అమ్మ డాక్టర్ కావడంతో బైపీసీ చేశాను.. ఇంటర్ సెకండ్ ఇయర్‌లో మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు వచ్చింది. సెలవుల్లో ఉత్తరాదికి రైలులో వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు స్నేహితులతో ఆడుకుంటూ నడుస్తున్న రైలునుంచి కిందపడి తలకు గాయమై అంగవైకల్యం కలిగింది. వరంగల్‌లో ఎంబీబీఎస్ సీటు సంపాదించి వరంగల్‌లో చదివాను. ఇప్పుడు 2023 జనవరి నుండి బచ్చన్నపేటలో ప్రభుత్వ వైద్యుడిగా కొనసాగుతున్నాని తెలిపారు.

# యథేచ్ఛగా ఇసుక దందా..!!

**- చక్రం తిప్పుతున్న తాజా మాజీ కౌన్సిలర్..!**

**- పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఓ తాజామాజీ కౌన్సిలర్ కనుసన్నల్లో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతున్నా ఈ వ్యవహారం తెలిసినా అధికారులు పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నా జిల్లాకేంద్రంలో కొనసాగుతోంది. జనగామ మండలంలోని వడ్లకొండ, చీటకోడూరు ప్రాంతాల్లో ఇసుక అక్రమ వ్యాపారులు దర్జాగా తవ్వకాలు సాగిస్తున్నారు. అక్రమంగా తరలిస్తే వారిపై పీడీ యాక్టు అమలు చేస్తామని తరచూ హెచ్చరించే జిల్లా అధికారులు మండలంలో నిత్యం ఇసుకతవ్వి తరలించుకుపోతున్న వారిపై కనీస చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాగా, జనగామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ తాజా మాజా కౌన్సిలర్ ఇసుక అక్రమ వ్యాపారులకు అండగా ఉంటూ రోజు ఉదయం



జనగామ లోని ఒక సెంటర్లో నిలబడి ఎక్కడ ఇసుక డంప్ చేయాలో చెప్పుకుంటూ అక్రమ వ్యాపారులకు సహకరిస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాకేంద్రంలోనే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు కిందస్థాయి సిబ్బందిని అక్కడికి పంపి చేతులు దులిపేసుకుంటున్నారని, కింద స్థాయి సిబ్బంది మామ్ముళ్లు తీసుకుని వదిలేస్తున్నారని, అధికారులకు కూడా ఇందులో వాటా ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక దందా, ఇసుక తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

**- జోరుగా కల్తీ ఇసుక దందా..:**

ఇళ్ల నిర్మాణదారుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఇసుక వ్యాపారులు, ఎలాంటి అనుమతులు లేకున్నా.. పెద్ద మొత్తంలో ఇసుకను జనగామ జిల్లా కేంద్రానికి చేరవేస్తూ వ్యాపారం చేస్తున్నారు. ఒక ట్రాక్టర్‌కు మూడు నుండి నాలుగు వేలరూపాయలు తీసుకుంటూ కల్తీ ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.






## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఎప్పుడూ...?

**బచ్చన్నపేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :**




బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వానాకాలపు వరికోతలు ప్రారంభమయ్యాయి..... గ్రామాల్లో ఐకేపీ, పిఎసీఎస్ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ఇప్పటికే పలుగ్రామాల్లో రైతులు దళారులకు విక్రయిస్తున్నారు. మరికొందరు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులు పోసి ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది వందల ఎకరాల్లో వరిసాగు అయ్యింది. మండలంలోని 26 గ్రామాల్లోను ఐకేపీలకు,(పీఏసీఎస్) లకు కోనుగోలు కేంద్రాలను కేంద్రాలను కేటాయించారు. సన్న, దొడ్డురకాలు మొత్తం లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యందిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రైవేటు కొనుగోళ్ళు, జరిగినప్పటికీ, ప్రభుత్వం గిట్టుబాటు ధరకోసం ధాన్యం కేంద్రాలకు వస్తుందని అధికారులు చెప్తున్నారు. ధాన్యం దళారుల పాలు కాకముందే మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలు త్వరగా ప్రారంభించాలని, కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వారం పదిరోజులలోపు రైతుల ఖాతాల్లో జమ చేయాలని, మండల రైతులు కోరుతున్నారు.

## స్నేహితురాలు కుమార్తె అనారోగ్యానికి ఆర్థికసాయం

**కొడకండ్ల, అక్టోబరు 12 ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలకేంద్రంలో నమిత్రులు అందరూ కలిసి ఫ్రెండ్లీకేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. స్నేహితురాలి కూతురు అనారోగ్యంతో ఆపదలో కిమ్స్ హాస్పిటల్, హైదరాబాదులో ఉందని తెలిసి కేవలం 24గంటల వ్యవధిలోనే లక్షా ఐదువేల నాలుగు వందల రూపాయలను తనతోటి స్నేహితులతో స్థానికంగా కొడకండ్ల మండల కేంద్రంలో ఏర్పాటు అయిన బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ అధ్వర్యంలో అధ్యక్షులు ప్రసన్న కూమార్‌కి తెలియగానే బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ వాట్సాప్ గ్రూప్‌లో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ కొడకండ్ల గ్రామ పెద్దలు, జిపిహెచ్ఎస్ మిత్రుల సహకారంతో 1,05,400ను బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ ఆధ్వర్యంలో కలెక్ట్ చేసి శనివారం తోటి మిత్రులతో కలిసి హైదరాబాదులోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి పాపని తల్లి తండ్రులను పరామర్శించడంతో పాటు కలెక్ట్ చేసిన మొత్తం 1.05లక్షలను అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా తల్లిదండ్రులు ఇద్దరు కూడా బెస్ట్ ఫ్రెండ్స్ సోసైటీ ద్వారా అందించిన పైసలు కంటే వారు చూపించిన ప్రేమను మాకు అందించిన ధైర్యాన్ని మాజీవితంలో మర్చిపోలేము అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు ప్రసన్నకూమార్, ఉపాధ్యక్షులు నర్మెట మమతారాణి, ఎరుకలి రాజు, బిఎఫ్ఎస్ ఎలక్షన్ టీం రవి చిలుసాని పెటిక, కోశాధికారి గుర్రం రమేష్, కార్యదర్శులు పసునూరి సురేష్, వల్లూరి ఉపెందర్, సహాయకార్యదర్శి. మైలపాక అంజి, సలహాదారులు. కొండ్రాతి, నరేష్, ఎన్నం, అంబదాస్, ఈ రెంటి నిర్మల, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని మోడీ ప్రభుత్వం వెంటనే ఆమోదించాలి

నల్లబెల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యా ఉద్యోగ రంగాల్లో 42శాతం రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదించకుండా బీసీ వ్యతిరేక వైఖరితో మోడీ ప్రభుత్వం వ్యవహరించడం వల్లనే రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల ప్రక్రియలో అనేక ఆటంకాలు కలుగుతున్నాయని బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు అన్నారు. మండల కన్వీనర్లు జక్కుల భగత్ ,బొడిగె వంశీ జక్కుల తరుణ్,జక్కుల మణిదీప్ ,జక్కుల కార్తీకల నాయకత్వంలో మండల కేంద్రం నల్లబెల్లి బస్టాండ్ ఆవరణలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ బుట్టం మాధవరెడ్డి హైకోర్టులో వేసిన కేసు ప్రతులను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించకుండా బీసీ ప్రధాన మంత్రిని అంటున్న మోడీ ఎందుకు ఆమోదించడం లేదని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వం కారణంగానే తెలంగాణలో బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లు సాధించడానికి అన్ని రాజకీయ పార్టీలను బీసీ సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ ద్వారా బలమైన ఉద్యమాన్ని నిర్మించి మోడీ ప్రభుత్వం బీసీ చట్టాన్ని 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, పందుగ తరుణ్, బొడిగే చంద్రకాంత్, ఎలబోయిన హిమవంత్, అల్లె రాంచరణ్, సంగెం సిద్ధూ, గడ్డం రితీష్, జక్కుల భార్గవ్, బన్నీ, కళ్యాణ్, బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నాచినపల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, అక్టోబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం 1989-90లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 90మంది విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా చదువులు చెప్పిన గురువులకు మెమొంటోలతో పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. 35 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. చదువులు నేర్చుకున్న తరగతి గదులను ఒకసారి నెమరు వేసుకొని గతంలో జరిగిన వాటిని గుర్తు తెచ్చుకున్నారు. విద్యార్థులు వివిధ స్థాయిల్లో స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎలుగొండ రామస్వామి, కూచన ప్రసాద్, పెండ్లి యాదిరెడ్డి, శ్రీరామోజు శ్రీనివాస్, జంగ రాజిరెడ్డి, చల్ల మంజుల, శ్రీలత, శ్రీదేవి, రాజ్‌కుమార్, రాజు, రంగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికురాలికి పట్టుచీర అందించిన దాత వేణు

నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త



ఆర్టీసీ నర్సంపేట డిపోకి చెందిన కం(డాక్టర్) గొలనకొండ వేణు చైతన్య దంపతుల కనిష్ట కుమార్తె ఆరాధ్య 9వ,పుట్టినరోజు సందర్భంగా ఆదివారం గురిజాల గ్రామ పారిశుధ్య కార్మికురాలు పాకాల రేణుకకు పట్టుచీర అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులు గ్రామంలో పారిశుధ్యాన్ని, పరిశుభ్రతను నిత్యం నిర్వహించడంలో చేస్తున్న సేవలను వారు గుర్తించి, వారిని గౌరవించాలనే ఉద్దేశంతో తమ పిల్లల పుట్టినరోజున ఒకేసారి అందరికి కొత్త దుస్తులు అందజేసి వదిలేయకుండా, శాశ్వతంగా తన తుది శ్వాస ఉన్నంత వరకు నిరంతరాయంగా వారికి పంపిణీ చేయడానికి వినూత్నంగా శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది జనవరి 30న తమ కుమారుడు అర్జున్ పుట్టిన రోజున ఈ కొత్త కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. ఇట్టి వినూత్న కార్యక్రమానికి గ్రామస్తులు, తోటి ఉద్యోగులు వేణు దంపతులను ప్రశంసిస్తున్నారు.

## ఆర్‌టిఐ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం

చెన్నారావుపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన ఆర్‌టిఐ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి రామును సంస్థ బాధ్యులు సన్మానించారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిష్కరణ దినోత్సవ వేడుకలు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఆదివారం ఘనంగాజరిగాయి. కాగా లింగగిరి గ్రామానికి చెందిన రాము ఆర్‌టిఐలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తూ వస్తున్నారు. ఆర్‌టిఐ పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎంతో మంది యువకులను సభ్యులుగా చేర్పిస్తున్నారు. ఆర్‌టిఐలో సమర్థవంతంగా పనిచేస్తున్న రాము సేవలను గుర్తించిన ఆర్‌టిఐ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు తెలంగాణ ఆర్‌టిఐ కమిషనర్ గోపాల్‌రావు, జిల్లా అధ్యక్షులు చంటిముదిరాజ్ చేతుల మీదుగా సన్మానం పొంది అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అవార్డు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## పట్టణ గౌడ సంఘం నూతన కమిటికి సన్మానం

నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త



కంఠమహేశ్వరస్వామి ఉత్సవం సందర్భంగా బిసి సంఘం జిల్లా అధ్యక్షులు సోల్తి సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ గౌడ సంఘం నూతన కమిటి తో పాటు తాళ్ళపెల్లి చంద్రమోళి గౌడ్ కి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సదానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, కమిటీ సభ్యులు తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగులగాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగెల్లి ప్రమోద్ గౌడ్, సుక్కరవి గౌడ్, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్, ఉపాధ్యక్షులు గండి నర్సయ్య గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, దొమ్మటి కుమార్ గౌడ్, సాంబరాజ్ మల్లేశం, నరేందర్, సోల్తి అనిల్ గౌడ్, ముక్క కనుకయ్య గౌడ్, గండి సంతోష్ గౌడ్, జూలూరి సత్యనారాయణ గౌడ్, గందు వెంకటేశ్వర్లు గౌడ్, గౌడ సంఘ సభ్యులు గౌడ బాంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం 85వ వర్ధంతి

నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త

పట్టణంలో ఆదివాసి సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో మన్యం వీరుడు ఆదివాసిల ఆశాజ్యోతి కొమురం భీం 85వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణంలో నివాసం ఉంటున్న ఆదివాసీలు, నర్సంపేట పరిసర గ్రామాలలో నివాసముంటున్న ఆదివాసులు హాజరై ఆదివారం కొమరం భీం విగ్రహానికి పువ్వులతో అభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ నర్సంపేట పట్టణ ఆదివాసి సంక్షేమ సాంస్కృతిక సేవా సంఘం అధ్యక్షులు సువర్ణపాక పాపారావు మాట్లాడుతూ కొమరం భీమ్ యొక్క పోరాటం మరువలేనిది ఆదివాసుల కోసం అతను చేసిన త్యాగం మహోన్నతమైనదని కొనియాడారు. భీం ఆశయ సాధనలో అందరూ నడవాలని ఆయన ఆశయాలను సాధించడం కోసం నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆదివాసి సంక్షేమ సాంస్కృతిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సువర్ణపాక జగ్గారావు, గొంది సమ్మయ్య, ఇరుప చంద్రయ్య, తన్నరి కృష్ణమూర్తి, ధనుసర్ అంజయ్య, కొనకవి విజయ్, కల్తి మహేందర్, మొలకమ్ వీరస్వామి, ఏనుగు నారాయణ, కల్తీ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మాధవనగర్ కాలనీ కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామశివారు మాధవనగర్ కాలనికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని పరామర్శించారు. ఇటీవలే ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు యూత్ జిల్లా ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్, మండల నాయకులు మంచాల సదయ్యల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకొని కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ మగ్గిడి సాంబయ్య, పోతరాజు నర్సయ్య, దాసరి సాంబయ్య, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు రూపిక సుమన్, సొరపు సాంబరాజు, టేకుల సాయిబాబా, కాలెపాక ఎల్లస్వామి, అరకాల సంపత్, మంచాల హరీష్, రమేష్, పానుగంటి కొమ్మాలు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిమాజీ మంత్రి జానారెడ్డి,ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం మాజీ హోం మంత్రి, మాజీ సీఎల్పీ లీడర్ కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, హన్మకొండలోని ఎమ్మెల్యే దొంతి నివాసంలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జానారెడ్డి,ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిలు దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జయశంకర్ వార్త

## సంధ్య కు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

చిట్యాల (మొగుళ్ళపల్లి) అక్టోబర్ 12 ప్రభాతవార్త :



మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నడిగోటు రాము సోదరి సంధ్య అనారోగ్యం తో బాధపడుతూ హనుమ కొండలోని అజార ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆస్పత్రికి వెళ్లి బాధితురాలు సంధ్యను పనమార్పించారు. సంధ్య కు మెరుగైన వైద్య సేవలను అందించాలని, వైద్యులను కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

చిట్యాల, అక్టోబర్ 12 ప్రభాతవార్త:



మండలంలోని గిద్దె ముత్తారం గ్రామానికి చెందిన కనకం లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు ఆదివారం మాజీ సర్పంచ్ పోలవేణ దోపాలు, మాజీ ఎంపీటీసీ పప్పుల విజయలక్ష్మి సంజీవయ్య , గ్రామస్తులు కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వారి వెంట గ్రామస్తులు ఆకుల చేరాలు, పంచిక మహేష్, మోరే రవీందర్, మారపల్లి సిద్దు, రమేష్, వాసాల ప్రభాకర్, వెంకటేష్, రాజేందర్, పవన్, రాజు, సతీష్, సాంబయ్య, అశోక్, సమ్మయ్య, రాము, సారయ్య, సాంబయ్య, దుర్గయ్య ఎస్సీ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శరీర అవయవ దానం పై అవగాహన

భూపాలపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

భూపాలపల్లి చెలుపూరు నివాసి దేవునూరి ఎల్లమ్మ 4.10.2025 అనారోగ్యంతో మరణించగా వారి కుమారుడు దేవునూరు చంద్రమోళి, ముగ్గురు కుమార్తెలు అల్లుళ్ల సహకారంతో వారి అమ్మ కోరిక మేరకు సమాజ హితం కోరి, తన దేహాన్ని వైద్య విద్యా నిమిత్తం, కే ఎం సి వరంగల్ మెడికల్ కాలేజీకి, తెలంగాణ శరీర అవయవదాన అసోసియేషన్ ఆధ్వర్యంలో అదే రోజు దానం చేయడం జరిగింది. తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల వరంగల్ ఆధ్వర్యంలో ఈరోజు వారి ఇంటి యందు దశదినకర్మ కార్యక్రమం అనంతరం, ఎల్లమ్మ గారి సంస్మరణ సభ నిర్వహించి, వారి ఆత్మకు శాంతి మోనం పాటించి, కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి, అభినందన పత్రం తో సత్కరించి, ప్రత్యేక ధన్యవాదములు తెలుపునైనది. హాజరైన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానం పై అవగాహన కల్పించనైనది. అసోసియేషన్ ప్రతినిధి మల్లారెడ్డి గారు మాట్లాడుతూ... ఎల్లమ్మ గారు మరణిస్తూ... నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపును ఇచ్చింది, దేహదానంతో 100 మంది వైద్య విద్యార్థుల శాస్త్ర పరిశోధనకు, సర్జరీ, వైద్య విద్య నేర్చుకోవడానికి ఉపయోగపడింది అని అన్నారు. ముఖ్య అతిథి గా వచ్చిన బైరి నరేష్ గారు మాట్లాడుతూ దేహదాత ఎల్లమ్మ గారు అమరులు వారి దేహ దానం తో వైద్య విద్యకు బహుళ ప్రయోజనం కల్పినది, అపోహలను వదిలి, మూఢచారాలను, మూఢ నమ్మకాలను వదిలి పెట్టి, జ్ఞానవంతులైదామని కోరినారు . వివరాలకు 8790548706, 9490133650,సెల్ నంబర్లను సంప్రదించ వలసిందిగా కోరినారు. బంధుమిత్రులు, కే కుమారస్వామి, రవి రాములు రాజు శ్రీనివాస్ సదానందం గార్లు పాల్గొన్నారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగాల పద్మ,వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ఎస్ సత్యనారాయణ ఉపాధ్యక్షులు, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుల కాలేశ్వరం నరసింహారావు , భూపాలపల్లి అసోసియేషన్ అధ్యక్షులు చంద్రమోళి, మూడుముళ్ల రాజు, పరుశరాములు

## సుప్రీంకోర్టు జడ్జి గావాయిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

### అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య

టేకుమట్ల అక్టోబర్ 12 ప్రభాతవార్త :

భారతదేశ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయి పైకి ఓ మతోన్మాద లాయర్ రాకేష్ కిషోర్ బూటు విసిరేసి దాడి చేయడం ప్రజాస్వామ్య రాజ్యాంగం పైన జరిగిన దాడిగానే బావిస్తున్నామని , అతనిపై దేశద్రోహం, క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ అరకొండ రాజయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లేకార్డ్స్ పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత పుల్ల మల్లయ్య మాట్లాడుతూ. భారతదేశ అత్యున్నతమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయి పైకి సీనియర్ అడ్వకేట్ రాకేష్ కిషోర్ షూ విసిరి దాడికి ప్రయత్నించడం పై



ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంఘటనను అంబేద్కర్ యువజన సంఘం తో పాటు ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయి పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై దేశ ద్రోహం క్రిమినల్ కేసులు పెట్టి, అరెస్ట్ చేసి కఠినంగా శిక్షి ంచాలని అన్నారు. నిమ్న జాతి వర్గానికి చెందిన భారత సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా పని చేయడం ఇష్టం లేదని ,దీని వెనుక మతోన్మాద , మనువాద ఆర్ఎస్ఎస్ వ్యక్తులు ఉన్నారని భావిస్తున్నామన్నారు. రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ సభ్యత సంస్కారం లేకుండా షూ విసిరి అవమాన పర్చిన ఆ వృత్తికే గౌరవం లేకుండా చేశాడన్నారు. ఈ దాడి ప్రజాస్వామ్య రాజ్యాంగంపై జరిగిన దాడిగా మేము భావిస్తున్నామన్నారు . ఇప్పుడు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరిగింది. రానున్న రోజుల్లో సామాన్యులకు రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు చెందిన వారందరూ ఏకమైతేనే రాబోయే రోజుల్లో మనువాద శక్తులను అరికట్టగలమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వమే చూసుకోవాలని తెలిపారు. . దీనికి పూర్తి బాధ్యత వహించి భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమిత్ షా ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామా చేసి ప్రపంచంలో కెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్, మండల ఉపాధ్యక్షులు పారన్నంది రాములు, అరకొండ రాకేష్, కొండ్ర పైడి, మిట్టపెల్లి రవి, బచ్చుల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

టేకుమట్ల అక్టోబర్ 12 ప్రభాతవార్త:

టేకుమట్ల మండలంలోని ఎంపేడు గ్రామంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు. ఎంపేడు గ్రామం నుండి కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం నాగారం గ్రామానికి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న. ఉడుత వెంకటేష్, రోౌ ట్ల అవినాష్ రెడ్డి, టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ (వి) గ్రామానికి చెందిన అప్పని రమేష్ ను పట్టుకొని ట్రాక్టర్లను సీల్ చేసి కేసు నమోదు చేసినట్లు. ఎస్సై దాసరి సుధాకర్ తెలిపారు.



## కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి ముగ్గురు మండల నాయకులు పోటీ

చిట్యాల, అక్టోబర్ 12 ప్రభాతవార్త :

కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి ఎన్నికలు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి తెలిపారు. అయితే మండలం నుండి అధ్యక్ష పదవికి ముగ్గురు కాంగ్రెస్ నాయకులు పోటీ పడుతున్నట్లు తెలిసింది. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, దళిత రత్న సభ్యుడు, టీపీసీసీ కార్యదర్శి, ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ ,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి దెబ్బెట రమేష్ లు పోటీ చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పోటీదారులు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన వివరాలను వ్యక్తం చేస్తూ, నామినేషన్లు దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే టేకుమట్ల మండలం నుండి గాజర్ల అశోక్ సైతం అధ్యక్ష పదవి రేసులో ఉన్నట్లు సమాచారం. సోమవారం జరిగే అధ్యక్ష పదవి ఎన్నికల్లో జిల్లా అధ్యక్ష పీఠం ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి.

## స్థానిక సంస్థలు ఎన్నికలు జరగక కుంటుపడుతున్న అభివృద్ధి

భూపాలపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక సుమారు రెండు సంవత్సరాలు గడుస్తుందని, ఎన్నికలు జరగక గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని వెంటనే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొరిమి రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు పదవి కాలం పూర్తయి సుమారు రెండు సంవత్సరాలు గడుస్తుందని దీంతో అభివృద్ధి ఆగిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించడంతో రిజర్వేషన్లు 50 శాతం మించరాదని హైకోర్టు స్టే విధించడంతో ప్రస్తుతం ఎన్నికలు వాయిదా పడ్డాయ న్నారు.



దేశంలో 65శాతం బీసీలు ఉన్నారని ప్రభుత్వం దానికి 42 శాతం రిజర్వేషన్ కేటాయించడంతో కోర్టు జోక్యం చేసుకొని రిజర్వేషన్లు 50 శాతం మించరాదని నిబంధనలు ఉన్నాయని దీంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ఆగిపోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేదంటే కాంగ్రెస్ కు నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్ కోసం సుప్రీంకోర్టుకు వెళ్లడం అనేది కాలయాపన తప్ప మరేం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు లేక గ్రామాలు, మున్సిపాలిటీల కాల పరిధి ముగిసి సుమారు రెండు సంవత్సరాలు అవుతుందని, రాష్ట్రానికి రావలసిన నిధులు రాక అభివృద్ధి స్తబ్దతగా మారిందన్నారు. బీసీ రిజర్వేషన్ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీగా స్థానిక సంస్థ ఎన్నికల్లో జిల్లాలో రేగొండ, చిట్యాల, మొగుళ్లపల్లి, భూపాలపల్లి మండలాల్లో పోటీ చేయడం జరుగుతుందని ఎంపీటీసీ జెడ్పిటిసి సర్పంచులు అధిక స్థానాలు గెలుచుకునే విధంగా మా ప్రయత్నం ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని పోరాటాలు నిర్వహించే పార్టీలను ప్రజలు ఆదరించాలని ఈ సందర్భంగా రాజ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్,క్యాతరాజ్ సతీష్,కోరిమీ సుగుణ,గంగసరపు శ్రీనివాస్ ,నేరెళ్ల జోసెఫ్ ,గోలి లావణ్య ,మహేష్,పీక రవికాంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలి

**-ఐసిఈయు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**-ఐసిఈయు 39 వార్షిక మహాసభలు**

**-ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్**









**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఆదివారం ఐసిఈయు యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్.ఐ.సి కార్యాలయం నుండి ఎస్ఎస్ఎల్వి ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ డివిజన్ ఐసిఈయు అధ్యక్షుడు శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ డివిజన్ 39వ వార్షిక మహాసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ ఎల్ఐసి గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని, వందశాతం క్లెయిమ్స్ ఎల్ఐసి ద్వారా అందుతున్నాయన్నారు. ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు సమిష్టి కృషి ద్వారా ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు.

**-ఐసిఈయు సౌత్ సెంట్రల్ జోన్ ప్రధానకార్యదర్శి రవీంద్రనాథ్:**

కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న సంస్కరణల మూలంగా ఎల్ఐసి రోజురోజుకు క్షీణిస్తుందని దీనిని బలోపేతం చేయడం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్న ఎన్డిఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తన ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లను అదిగమించిందని ఇవి యాజమాన్యం, ఉద్యోగుల మీద ప్రేమతో వచ్చినవి కాదని పోరాటాల ద్వారానే సాదించామన్నారు. 2004నుండి సీర్వస్ టాక్స్ కు వ్యతిరేకంగా తర్వాత జీఎస్టికి వ్యతిరేకంగా యూనియన్ చేసిన పోరాటాల ఫలితంగా ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టిని ఎత్తివేశారని ఇది గొప్ప విజయం అన్నారు. 2019తర్వాత చేసిన పోరాటాల ఫలితంగా త్వరలో ఎల్ఐసిలో అసిస్టెంట్ల నియామకం జరుగబోతుందని అన్నారు. గత 11సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఏన్డియే ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగాలంటే పోరాటం తప్పదని ఇందులో బావ సారుప్యత కలిగిన ఉద్యోగులను సామాన్య ప్రజలను కలుపుకొని పోవాలని పిలుపునిచ్చారు.

**-జోనల్ సంయుక్త కార్యదర్శి తిరుపతయ్య:**

అద్భుతమైన వేతన సవరణ పొందగలిగామంటే అందుకు ఎల్ఐసి బలంగా ఉండడమే అని దాని వెనుక వెన్నుదన్నుగా నిలిచే యూనియన్ కూడా బలంగా ఉండాలని అన్నారు. ఈ మహాసభలో వరంగల్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ సుధాకర్ బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, యూనియన్ డివిజన్ కార్యదర్శి ఎం.ప్రభాకర్, వరంగల్ డివిజన్ కోశాధికారి రేష్మ, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, ఐసిఈయు మహబూబాబాద్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్ మల్లేశం, ఎస్.మోహన్‌రెడ్డి, నాయకులు ఎం.డి యాకుబ్అలీ, ఎం.రామలింగం, ఆర్.శ్రీనివాస్, డి నవీన్‌కుమార్, ఎస్.బాలకిషన్, సి.హెచ్ చేతన్, ఎస్.రాంకిషన్, మహిళా విభాగం కన్వీనర్ అమ్మాజీ, ఎల్ఐసి ఏవోఐ నాయకులు కమటం స్వామి, బానోత్ సేవియా, మీగడ లింగన్న, ఎల్ఐసి ఎల్ఐఏఎఫ్ఐ నాయకులు బెల్లకొండ శ్రీనివాస్, ఉద్యోగులు, ఏజెంట్లు పాల్గొన్నారు. ఎ

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## బీసీ కుల సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం

**గార్ల,అక్టోబర్12,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 14న బీసీ జాక్ తలపెట్టిన బంద్‌కు అన్ని కుల, ప్రజా సంఘాల ప్రజలు మద్దతు ఇవ్వాలని పలువురు బీసీ సంఘాల నాయకులు కోరారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బీసీలకు వచ్చే రిజర్వేషన్‌ను గతంలో లాగానే అమలు చేయాలని, అన్‌రిజర్వ్‌డ్‌ను ఎత్తివేయాలని, బీసీలకు రిజర్వేషన్‌లతో కూడిన కేటాయింపుల జాబితా ఉండాలని, లేనియెడల బీసీలు రాజకీయంగా మసకబారుతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన 42శాతం రిజర్వేషన్ కొనసాగే వరకు బీసీ సంఘాల ప్రజలు సమన్వయ పోరుతో ఉద్యమించాలన్నారు. బీసీ సంక్షేమ సంఘాల జాక్ తలపెట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సూత్రపు రాజుయాదవ్, శీలంశెట్టి రమేష్, నాగేశ్వర్‌రావు, వెంకన్న, ఉత్తరయ్య, శ్రీనివాస్, విద్యాసాగర్, రమేష్, రామారావు, క్రాంతి, నాగరాజు, రాజేష్, సమ్మయ్య, రాకేష్, రాజేష్, కృష్ణ, పిచ్చయ్య, లింగయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లుగా చెల్లించని బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు

**-రోడ్డున పడ్డ 26వేల మంది విద్యార్థులు**

**గార్ల,అక్టోబర్12,ప్రభాతవార్త:**





రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను చెల్లించకపోవడంతో 26వేల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారని తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వెంకన్ననాయక్, భూక్య హరినాయక్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ నిదులను వెంటనే విడుదల చేసి ఎస్సీ, ఎస్టి విద్యార్థులను ఆదుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టి కులాలకు చెందిన పేద విద్యార్థులకు కార్పోరేట్‌స్థాయి విద్యను అందించేందుకు రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కీం ప్రవేశపెట్టారన్నారు. ప్రాథమిక తరగతిలో ఒక్కో విద్యార్థికి రూ.28వేలు, ప్రాథమికోన్నత తరగతిలో వసతితో కలిపి రూ.42వేల చొప్పున చెల్లిస్తారని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఎంపిక చేసిన 230ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య, భోజనం, వసతి, పుస్తకాలు, బట్టలు అందజేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిదులు చెల్లించడం ద్వారా పథకం సజావుగా సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 220కోట్లు ప్రైవేట్ పాఠశాలలకు బకాయి పడిందని, దళిత గిరిజన విద్యార్థి సంఘాలు గత ఏడాది నుండి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా చెల్లించకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ఈ పథకంలోని విద్యార్థులకు విద్యతో పాటు భోజనం, వసతి కల్పించలేకపోతున్నామని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26వేల మంది దళిత, గిరిజన విద్యార్థులు చదువుకు దూరమై రోడ్డున పడ్డా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస మానవత్వం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజులుగా పాఠశాలలకు వెళ్లకుండా రోడ్డున పడ్డ దళిత, గిరిజన విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయాలని అన్నారు. జిల్లాలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి అన్ని సంఘాలతో చర్చించి ఉద్యమ కార్యాచరణ చేపడుతామని తెలిపారు.

## జస్టీస్ బి.ఆర్ గవాయిపై దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలి

**మహబూబాబాద్ టౌన్,అక్టోబర్12,ప్రభాతవార్త:**



భారత దేశ సుప్రింకోర్టు జస్టిస్ బి.ఆర్ గవాయిపై దాడికి పాల్పడ్డ వారిపై శిక్ష పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జినక స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జస్టీస్ బి.ఆర్ గవాయిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ధర్మం ముసుగులో ఆదర్శవాదులు చేస్తున్న రాజ్యాంగ చట్ట వ్యతిరేక శక్తుల దాడులను అన్నివర్గాల ప్రజలు ఖండించాలన్నారు. బి.ఆర్ గవాయి దళితుడు కావడంతో అగ్రవర్ణ ఆదర్శవాదులు జీర్ణించుకోలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పులి శ్రీను, దేవి, ఉపేందర్, బాలకృష్ణ, సందీప్, సమ్మయ్య, రాధ, ఎల్లయ్య, సుదారాణి, సతీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## గాడిపెల్లి కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

**చిన్నగూడూరు,అక్టబర్12,ప్రభాతవార్త:**



చిన్న గూడూరు మండలకేంద్రానికి చెందిన టియుడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపల్లి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, టివి9 రిపోర్టర్ యాదగిరి, టివి5 రిపోర్టర్ శేఖర్‌ల మాతృమూర్తి గాడిపెల్లి దేవకమ్మ మృతదేహం వద్ద జిల్లాకు చెందిన ప్రముఖులు, ప్రజా సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారు.

## రిజర్వేషన్ల కోసం కృషిచేస్తున్న సీఎంను విమర్శించడం మూర్ఖత్వం

**-పెద్దినేని వెంకటేశ్వరరావు**

**బయ్యారం,అక్టోబర్12,ప్రభాతవార్త:**



బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం కృషిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం మూర్ఖత్వమని బయ్యారం మండల సీనియర్ నాయకులు పెద్దినేని వెంకటేశ్వర రావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కామారెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో మొదటి సారిగా సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో ప్రజాప్రభుత్వంలో కుల గణన చేసి జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో వాటా కల్పించి జీవో జారీ చేస్తూ హైకోర్టు రెండు వారాల గడువుతో స్టే ఇస్తే బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు ముఖ్యమంత్రిని విమర్శించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, 12ఏండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలు బీసీల రిజర్వేషన్‌ల కోసం ఏం చేశారా చెప్పాలని ప్రశ్నించారు. ఈ రెండు పార్టీలు బిసిలకు వ్యతిరేకమని దీని ద్వారా స్పష్టమవుతుందన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

**- గ్రామీణ ప్రాంతంలో క్రీడలు ప్రోత్సహించడం అభినందనీయం**

**-ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్**



నరసింహుల పేట అక్టోబర్12:

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు ఆదివారం నరసింహుల పేట మండలం కొమ్ములవంచ గ్రామంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ 69వ రాష్ట్రస్థాయి అండర్ 19 బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో కనుమరుగైపోతున్న క్రీడలను గుర్తించి ఈ మారుమూల ప్రాంతంలో ఇలాంటి ఆటలను ఏర్పాటు చేసిన గ్రామ అంతర్జాతీయ క్రీడాకారుడు తోట సురేష్ అభినందించారు ప్రభుత్వం క్రీడల ప్రాముఖ్యతను గుర్తించి ప్రత్యేకమైన నిధులు కేటాయించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని క్రీడల్లో రాణించిన వారికి మంచి ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ అధికారి ఓ జ్యోతి క్రీడోత్సవాల పర్యవేక్షకులు మాధవి బండారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ నాయకులు రాజశేఖర్ దసురు రామకృష్ణ లక్ష్మణ్ వెంకన్న మధుసూదన్ శంకర్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్‌జైల్‌లో రిమాండ్‌లో ఉన్న ఖైదీ మృతి

**- అధికారుల నిర్లక్ష్యమేనంటూ**

**కుటుంబ సభ్యుల ఆందోళన**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :







సబ్‌జైల్లో రిమాండ్‌లో ఉన్న ఖైదీ మృతిసంఘటన పట్ల జనగామ జిల్లాకేంద్రం ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురైంది. కాగా, ఖైదీ మృతికి జైలు అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చేపట్టారు. సంఘటనకు సంబంధించి మృతుడు వారాల మల్లయ్య(42) భార్య వారాల హైమ పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి.... దేవరుప్పుల మండలం సింగరాజుపల్లికి చెందిన వారాల మల్లయ్య కూలీ పనిచేసుకుంటూ జీవించే వాడని, కాగా కొద్దిరోజుల క్రితం స్థానిక వడ్రంగి అయిన సడకంటి బ్రహ్మాచారితో ఇంటివద్ద జరిగిన చిన్న తగాదాతో తన భర్త మల్లయ్యపై బ్రహ్మాచారి చేసిన ఫిర్యాదు మేరకు దేవరుప్పుల పోలీసులు కస్టడీలోకి తీసుకుని జిల్లా జైలుకు ఈనెల 8వ తేదీన తరలించారన్నారు. కాగా, ఈనెల 11న (శనివారం) మల్లయ్య విషం కారణంగా ప్రమాదకర స్థితిలో చావుబతుకుల మధ్య ఉన్నాడని, జనగామ ఏరియా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం అందచేశారన్నారు. కాగా, అక్కడ పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించగా శనివారం సాయంత్రం మరణించినట్లు తెలిపారు. తన భర్త మల్లయ్య అనూహ్యంగా మరణించడంపట్ల పూర్తిబాధ్యత జైలు అధికారులు, సిబ్బందే కారణమని మల్లయ్య భార్య హైమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, ప్రస్తుతం తాను ఐదునెలల గర్భవతినని, కడుపేదరికంలో జీవించే తాము కూలీపనిచేసుకుంటు జీవనోపాధి వెళ్లదీస్తున్నామని, తన భర్త మల్లయ్య మరణంతో తమ కుటుంబం దిక్కుతోచని స్థితిలో వీధినపడిందన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన చిన్న ఘర్షణపై పోలీసుల అత్యుత్సాహంతో తనభర్తను జైలుకు పంపించడమే కాకుండా జైలులో నా భర్త చనిపోవడానికి, తమ కుటుంబం రోడ్డునపడడానికి ముఖ్య కారణం అన్నారు. ఈవిషయమై ఉన్నతాధికారులు పూర్తి విచారణ చేపట్టి వెంటనే జైలు అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు తన భర్త పోస్టుమార్టంను ఉన్నతాధికారుల సమక్షంలో పూర్తిగా వీడియో రికార్డు మధ్య జరిపి తన భర్తకు గల కారణాలు తెలియచేయడంతోపాటు తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధితురాలు హైమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## భగవంతుడి అనుగ్రహం కోసం పరితపించాలి

**- బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు**

ధర్మపురి, ప్రభాతవార్త:

భగవంతుడి పట్ల ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఉండాలని, భగవంతుడి కృప కోసం పరితపించాలని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. ధర్మపురి క్షేత్రంలో రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో చాగంటి కోటేశ్వరరావు చే రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. చివరి రోజున చాగంటి ప్రసంగిస్తూ ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అత్యంత శక్తివంతమైనదని, నరసింహ స్వామి కృప ఉంటే మృత్యువు కూడా దూరం అవుతుందని అన్నారు. ఇందుకు ఉదాహరణగా ప్రహ్లాదుడని వివరించారు. ప్రహ్లాదుడిని చంపాలని తన తండ్రి ఎన్నిసార్లు ప్రయత్నించినా నరసింహ స్వామి కాపాడారని పేర్కొన్నారు. గురువు పట్ల ఎవరైతే భక్తి కలిగి ఉంటారో, వారికి అంతా మంచే జరుగుతుందని సూచించారు. కార్యక్రమానికి ముందు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుమారుడైన హరీశ్వర్ కుమార్ చే రూపొందించిన ధర్మపురి క్షేత్ర ప్రాముఖ్యతను వివరించే డాక్యుమెంటరీ ప్రోమోను చాగంటి కోటేశ్వరరావు ఆవిష్కరించారు. అలాగే రాష్ట్ర ఐటీ ,పరిశ్రమల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు చాగంటి కోటేశ్వరరావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## హమాలి కార్మికుడు మృతి

**పలువురు నాయకుల నివాళులు**

ఇనుగుర్తి అక్టోబర్ 11 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని సిఐటియు కార్మిక వర్గం సీనియర్ హమాళి కార్మికుడు కామ్రేడ్ జడల సోమయ్య అకాలంగా మృతి చెందగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్, ఆదివారం వారి స్వగృహానికి చేరుకొని పార్థివదేహానికి పూల మాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ గత 25 30 సంవత్సరాలుగా హమాలీ యూనియన్ నాయకుడిగా పని చేస్తూ కార్మికుల సమస్యలపై ముందుండి పోరాటం నిర్వహించి సమస్యల పరిష్కారంలో తన వంతు సహాయ సహకారాలు అందించే వారిని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్, సోమరపు ఎల్లయ్య, సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద గర్భిణీకి పోషకాహారం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని ఇంద్రనగర్‌లో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన గర్భిణీ సేవంతకు నీడ సంస్థ దాత కరణ్ లావణ్య దంపతుల కు మార్తె కీర్తిక పుట్టిన రోజు సందర్భంగా 3వ నెల పోష కాహారాన్ని సంస్థ అధ్య క్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ ఆదివారం అంద జేశారు. నీడ సంస్థ తరుపున దాత కరణ్ గర్భిణీ సేవంతకు డెలీవరి అయ్యే వరకు పోష కాహారం అంద జేస్తున్నారు.ఇందులో భాగంగా 3వ నెల పోషకా హారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శారద, గుర్రం సతీష్ తదితరులున్నారు.

## చందుర్తిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

చందుర్తి అక్టోబర్ 12 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను చందుర్తి మండల బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం దగ్ధం చేశారు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధిలో భాగంగా మూసి వేస్తున్నారని, అలాగే కోడే మొక్కలను భీమన్న ఆలయంలో నిర్వహించడం పట్ల బిజెపి మండల శాఖ తీవ్రంగా ఖండించి నిరసన తెలిపింది, ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో సహకరిస్తాం కానీ....మూసివేస్తే మాత్రం ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆలయంలో ఉన్న దర్గాను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని అన్నారు, ఇట్టి ఆలోచనను వెంటనే విరమించుకొని ఆలయాన్ని తెరిచి భక్తులకు యధావిధిగా దర్శనాలు కల్పించాలన్నారు. లేదంటే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంచెట్టి రాకేష్,మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు సీనియర్ నాయకులు చింతకుంట గంగాధర్, చిలుముల హనుమయ్య చారి, ఎంజాల శ్రీనివాస్,లోకోజు సతీష్, గడిగొప్పుల జీవన్, బద్దం తిరుమల్ రెడ్డి కొక్కుల నరేష్, మోత్కుపల్లి రాజశేఖర్, చింతకుంట సాగర్ బందెల వెంకటేష్ చిర్రం తిరుపతి, బోరుకాయ తిరుపతి, మేడిశెట్టి శ్రీహరి, కుసుంబ లింగారావు,సిరికొండ తిరుపతి, పెరుక రంజిత్, ముకేశ్ శ్రీనివాస్, అశోక్, శ్రీనివాస్, సంపునూరు దేవయ్య నీరటి కిషన్ వేణు, మల్లేశం,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియాచెల్లించాలి

కేసముద్రం, అక్టోబర్ 12,(ప్రభాతవార్త

గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యమగాని వెంకన్న,గౌని వెంకన్న చిలువేరుసమ్మయ్య గౌడ్ అన్నారు. కేసముద్రంలోని హరిహర ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం ఐదవ మండల మహాసభలో వారు పాల్గొని మాట్లాడారు. గీత కార్మికులకు రావలసిన ఎక్స్ గ్రేషియాతో పాటుసంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు.అధ్యక్షుడిగా బబ్బూరి ఉప్పలయ్య,ఉపాధ్యక్షులు మేడి వెంకటేశ్వర్లు,వంగ సంపత్,కార్యదర్శి మూడెంవెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి జోగు రవీందర్, సభ్యులుగా కదిర



సోమయ్య, బుర్ర వెంకన్న, రాంపల్లి వెంకన్న, చిర్రగోని సాయిలు, గడ్డం ప్రభాకర్, గోపగాని వీరన్న, బొమ్మగాని ఎల్లయ్య,సోషల్ మీడియా కన్వీనర్ గాముంజల కుమారస్వామి,కో కన్వీనర్ వంశీ ఎన్నికైనట్లు ప్రకటించారు.




## ఎస్టీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

గూడూరు, అక్టోబర్ 12, (ప్రభాతవార్త

ఏజెన్సీ మండలాలను కలుపుతూ గూడూరు కేంద్రంగా ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మూతి భద్రి డిమాండ్ చేసారు. స్థానిక కొమురంభీం కాలనీలో ఆదివారం నిర్వహించిన ఫెడరేషన్ ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సమితి కేంద్రంగా, తాలూకా కేంద్రంగా కొనసాగిన గూడూరును కేంద్రంగా తీసుకొని జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్న గూడూరు, కొత్తగూడ, గంగారం, బయ్యారం, గార్ల మండలాలను కలుపుతూ ఎస్టీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలన్నారు. వచ్చే యేడాది జరగనున్న అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అవకాశం కల్పించాలని



కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయిలబోయిన వీరయ్య, ఈసం రమేష్, పెనుక ప్రభాకర్, బత్తుల శ్రీనివాస్, ముయ్యబోయిన వెంకన్న, మద్దెల రమేష్, కాక నర్సయ్య, ఐలబోయిన సమ్మక్క పాల్గొన్నారు.

## కేసముద్రంలో పాస్టర్స్ డే సెలబ్రేషన్స్

కేసముద్రం, అక్టోబర్ 12 (ప్రభాతవార్త



ఆదివారం"విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్" ఆధ్వర్యంలో పాస్టర్స్ డే వేడుకలను ఎన్టీఆర్ నగర్ లోని ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పాస్టర్ పిల్లి కుమారస్వామి, సరిత దంపతులను, సీనియర్ పాస్టర్ పిల్లి మత్తయు జీవమ్మ లను సంఘ సభ్యులు సన్మానించి, వారి దైవసేవా భక్తిని ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుని పక్షముగా సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు దాసరి యాకాంబరం, పిల్లి రాము, ప్రశాంత్, సంతోష్, చేతి వెంకట్రాం నరసయ్య, సిస్టర్ పూస అనసూయ, సౌజన్య, సౌందర్య, పావని, స్వాతి, స్వరూప, కొమరమ్మ, భద్రమ్మ పాల్గొన్నారు.

## గూడూరులో కొమురంభీం వర్ధంతి

గూడూరు, అక్టోబర్ 12, (ప్రభాతవార్త



ఆదివాసీ పోరాట యోధుడు కొమురంభీం 85వ వర్ధంతిని తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి నినదించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించి తన తుది శ్వాస వరకు నిజాం ముష్కరులకు వ్యతిరేకంగా పోరాడిన కొమురంభీంకు ప్రతి ఆదివాసీ బిడ్డ రుణపడి ఉండాలన్నారు. ఆయన పోరాట చరిత్రను తెలుసుకోవాలన్నారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని, లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, షెడ్యూల్ ప్రాంతంలోని 29 ప్రభుత్వ శాఖల జిఓలను చట్టం చేయాలని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 800 నాన్‌షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా గుర్తించాలని, ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగె నాగేశ్వర్‌రావు, జిల్లా, మండల అధ్యక్షులు బొల్లి సారయ్య, లింగాల కిరణ్‌కుమార్, ముయ్యబోయిన వెంకన్న, జక్క లక్ష్మయ్య, రేగ రమేష్, సునిల్, మల్లేష్, శ్రీను, సురేందర్, ప్రవీణ్, కిరణ్, పాపారావు, కార్తిక్, సందీప్, మధు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన మాజీ ఉప సర్పంచ్

కొత్తగూడ, అక్టోబర్ 12, (ప్రభాత వార్త



భారత రాష్ట్ర సమితి ( బి.ఆర్.ఎస్ ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మండలంలోని తాటి వారి వేంపల్లి శివారు మాసంపల్లి తండాకు చెందిన మాజీ ఉప సర్పంచ్ గుగులోతు సురేష్ నాయక్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ ను ఆయన కలిశారు.

## ఆర్టిసి నూతన ఎం.డి. వై. నాగిరెడ్డి కి ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ అధికారులు


**మహాలక్ష్మి పథకం సంస్థకు జీవం పోసింది**

**టీ జి ఎస్ ఆర్ టి సి కార్మికుల పనితీరు బ్రహ్మాండంగా ఉంది**

**ఇంధన పొదుపులో టీజీఎస్ ఆర్టిసి దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది**

**నూతన ఆర్టిసి ఎండి వై. నాగిరెడ్డి**

అక్టోబర్ 12, (ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ఆర్టీసీ నూతన ఎండిగా బాధ్యతలు చేపట్టిన వై. నాగిరెడ్డి ఐ.పి.ఎస్ మొదటిసారిగా ఆదివారం హనుమకొండ బస్టాండ్ ను పరిశీలించారు. ఆర్టీసీ ఎండీ ని రీజనల్ మేనేజర్ కార్యాలయ ఆవరణలోకి రాగానే ఆర్టీసీ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎండి వై. నాగిరెడ్డి రాబోయే మేడారం జాతర దృష్టిలో ఉంచుకొని అధికారులకు తగు సూచనలు చేశారు. ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ పనితీరు చాలా బాగుందని, రవాణా వ్యవస్థలో ప్రయాణికులను గమ్యస్థానాలను క్షేమంగా చేర్చే విధంగా ఆర్టీసీ కార్మికుల సేవలు చాలా బాగున్నాయి అని అన్నారు. ఇంధన పొదుపులో దేశంలోనే టీ.జీ.ఎస్.ఆర్టీసీ ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. అందుకు ఆర్టీసీ డ్రైవర్లను అభినందిస్తున్నానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది ప్రతి రోజు ప్రయాణిస్తున్నారు అని అన్నారు. ఆర్టీసీ లాభాల్లో ఉండగా చార్జీలు ఎందుకు పెంపతున్నారు అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ మహాలక్ష్మి పథకం మరింత పకడ్బందీగా అమలు చేయడం కోసం, మరియు సిబ్బందిని పెంచి రవాణా వ్యవస్థను మరింత అభివృద్ధి చేసి ప్రయాణికులకు మరింత సేవలు అందించేందుకు కొంత ఛార్జీలు పెంచక తప్పడం లేదని అన్నారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం



ఎప్పుడు అని అడగగా అది ప్రభుత్వం దగ్గర ఉందని అన్నారు. బ్రెడ్ విన్నర్ కోటాలో రిక్రూట్మెంట్ గతంలో పర్మినెంట్ గా ఉండేదని కానీ, గత కొంతకాలంగా కాంట్రాక్టు పద్ధతిన చేస్తున్నారన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ నేను క్రొత్తగా ఎం.డి గా వచ్చానని త్వరలోనే సమస్యల అధ్యయనం చేసి పరిశీలిస్తానని అన్నారు. ఎండిగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా వరంగల్ వచ్చిన సందర్భంగా అద్దె బస్సుల యజమాల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లక్కం ప్రభాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మారుపెల్లి రామిరెడ్డి, ఇతర అద్దె బస్సుల యజమానులతోపాటు, హనుమకొండ బస్టాండ్ స్టాల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రావణ్ రెడ్డి, బస్టాండ్ స్టాల్స్ అసోసియేషన్ టీం నాయకులు శాలువాలు బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ రాజు, వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, ఈ ఈ రవీంద్రనాథ్, డి ఈ ఆంజనేయులు, పిఒ డి. సైదులు, ఏవో రవీందర్, హనుమకొండ పోలీస్ సిఐ మచ్చ శివకుమార్, హన్మకొండ ట్రాఫిక్ సీతా రెడ్డి, కరీంనగర్ జోన్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ రవీందర్, వరంగల్ సెక్యూరిటీ ఎస్ఎస్ఐ సతీష్ లతోపాటు హన్మకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్, వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, వరంగల్ 2 డిపో మేనేజర్ రవిచందర్, పరకాల డిపో మేనేజర్ జి. రాంప్రసాద్, భూపాలపల్లి డిపో మేనేజర్ అమంచ ఇందు, తొర్రూర్ డిపో మేనేజర్ పద్మావతి, జనగామ డిపో మేనేజర్ స్వాతి, మహబూబాబాద్ డిపో మేనేజర్ వి. కళ్యాణి, ఆర్ ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, పిఒ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న, ఆర్ ఎమ్ పిఎ రమేష్, ఏవో ఆఫీస్ సూపర్నెంట్ సురేష్, మరియు ఆర్ ఎం రీజినల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది, పిఒ ఆఫీస్ సిబ్బంది, ఏవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

గూడూరు, అక్టోబర్ 12, (ప్రభాతవార్త

పట్టణానికి చెందిన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. స్థానిక వాకింగ్ గ్రౌండ్‌లో ఆరోజు ఉదయం ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఈ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ముయ్యబోయిన వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా ముక్తవరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మండల వెంకటేశ్వర్లు, ఊకె లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా నూనావత్ వీరన్న, స్పోర్ట్స్ కార్యదర్శిగా పెనుక ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా వాంకుడోతు గోపినాథ్, కోశాధికారిగా బత్తుల శ్రీనివాస్, గౌరవాధ్యక్షులుగా ఎండి కాసిం, వాంకుడోతు కొమ్మాలు, సలహాదారులుగా కన్న వెంకటేశ్వర్లు, సంగెపు స్వామి, బీరం వెంకట్‌రెడ్డి, అయిలబోయిన వీరయ్య, బుర్రి కొమురయ్య, భట్టు సారయ్య, ముంజాల పూర్ణచందర్, పేరాల రాము, కార్యవర్గ సభ్యులుగా గజ్జి మల్లయ్య, వడ్డూరి రాజలింగాచారి, సయ్యద్ కరీం, సిహెచ్ దేవేందర్‌రావు, బెజ్జం రమేష్, మడిపెద్ది భాస్కర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిటీ ప్రకటించింది. ఈ కమిటీ పదవీకాలం రెండేళ్ల పాటు కొనసాగుతుందని తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయిస్తూ తీర్మానించినట్లు తెలిపారు.

## మాజీ జెడ్పీటీసికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

గూడూరు, అక్టోబర్ 12, (ప్రభాతవార్త

ఇటీవల పితృ వియోగానికి గురైన గూడూరు మాజీ జెడ్పీటీసి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదెల సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. మండలంలోని మదనాపురం గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లిన నాయకులు సంజయ్‌కుమార్ తండ్రి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా, మండల నాయకులు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, బీరం శ్రీపాల్‌రెడ్డి, ఎద్ద నరేష్‌రెడ్డి, చంటి స్వామి, బుడిగె సతీష్, ఎండి రసూల్, శివరాత్రి సంపత్, ఓర్సు భిక్షపతి, రాసమల్ల యాకయ్య, మాదాసు రమేష్, సూర గంగయ్య, ఎల్ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో పల్స్ పోలియో విజయవంతం

**భాద్యత యుక్తంగా సహకరించిన**

**జిల్లా ప్రజలుఅధికారులు సిబ్బంది**

**కృషి అభినంద నీయం**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్**

**సత్య శారద**

**వరంగల్ జిల్లా వైద్యాధికారి**

**డాక్టర్ సాంబశివరావు**



**వరంగల్ సిటీ అక్టోబర్ 12 ప్రభాతవార్త**

పల్స్ పోలియో వినియోగంలో వరంగల్ జిల్లా ప్రజలు ప్రభుత్వం అధికారులు సిబ్బంది కృషితో 97శాతం విజయవంతం అయ్యిందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపారు. ఆదివారం వరంగల్ నగరంలో పల్స్ పోలియో చుక్కలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామాలు , పట్టణాలలో ప్రత్యేక పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రాలను ఏర్పాటు చేసామని అన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మొదటి రోజు ఎంపిక చేసిన కేంద్రాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు పోలియో చుక్కలు వేస్తారు అన్నారు. తరువాత రెండు రోజులు మిగిలిన వారు ఉంటే ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేసేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి ఆపోహలకు, ఆస్కారం లేకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, పల్స్



పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యవంతమైన పిల్లలే రేపటి దేశానికి సంపదని పిల్లల విషయంలో ఎలాంటి నిరక్ష ్యం చేయకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరినారు. వ్యాక్సినేషన్ తీసుకోవడానికి అర్హత కలిగిన 20వేల 121 మంది పిల్లలకు 98 శాతం మంది పిల్లలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పోలియో వ్యాక్సినేషన్ తీసుకొని పిల్లలను రేపు మా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా ఇంటింటికి సర్వే నిర్వహించి మిస్సయిన ప్రతి బిడ్డకు వ్యాక్సినేషన్ వేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.ప్రకాష్, స్టేట్ అబ్జర్వేర్స్ డా.ప్రసాద్, అశోక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారి డా. విజయ్ కుమార్, స్థానిక వైద్యాధికారి డా.దిలీప్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

## పిల్లల పార్కులో పెద్దల విన్యాసాలు..!

**-అధిక బరువుతో తూగి ఆట వస్తువుల విధ్వంసం**

**-అడిగే వారు లేరన్నట్లుగా విర్రవీగుతున్న వైనం**

**-పార్కు రక్షణకై సెక్యూరిటీ సిబ్బంది ఉండాలి..!?**

**-కాటారం శ్రీపాద పార్కులో చోటుచేసుకున్న వైనం..**

**కాటారం, అక్టోబర్ 12, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో గల చిదినేపల్లి వైపున ఏర్పాటు చేసిన శ్రీపాద చిల్డ్రన్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ఆట వస్తువుల పట్ల పిల్లల కోసం వచ్చి ఏకంగా తల్లిదండ్రులే ఎంజైయ్ చేస్తున్నారు. దీంతో అట్టి వస్తువులు వెంటనే అధిక బరువు మూలంగా నిరూపయోగంగా మారిపోతున్నాయి. అంతేగాకుండా ప్రేమపక్షులు కూడా అట్టి ప్రాంతంలో విహరిస్తున్నాయి. చిన్నారుల ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన పార్కు పట్ల పర్యవేక్షణ లేమితో సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తు చూడకుండ ఉండడం పట్ల సంబంధిత ప్రజలు జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. పిల్లల పార్కు పిల్లల పార్కు వలే ఉండాలి కానీ పిల్లలు ఆడుకోకుండా చిన్నారులను పక్కకు పెట్టి పెద్దలు ఎంట్రీ ఇస్తూ కాలక్షేపం పేరుతో పిల్లల బరువుకు అధిక మోతాదా గల పెద్దలు అట్టి ఆట వస్తువులపై విరుచుకపడడంతో అనేక వస్తువులు పార్కులో చిద్రమయ్యాయి. రూపాయలు లక్షలు వెచ్చించి చిన్నారులు ఆహ్లాదంగా విహరించాలనే తపస్సుతో ఏర్పాటు చేసిన శ్రీపాద చిల్డ్రన్ పార్కు అధికారుల తీరుతెన్నుతో చిదమ్రవుతుంది. అదేవిధంగా సమీప ప్రాంతంలో అసాంగీక కార్యకలాపాలు ఆకతాయిల పట్ల ఉందని, పోలీస్ అధికారులు సైతం ఇట్టి విషయంలో ప్రత్యేక దృష్టి కొనసాగించాలని కోరారు. పార్కు సమీపంలో గల ఇరువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేపిస్తే ఇట్టే నియంత్రణ సాగుతుందని పలువురు తెలుపుతున్నారు. వెంటనే అట్టి పార్కులో సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసి చిల్డ్రన్ పార్కులో పిల్లలు ఆడుకునే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తాచాటెందుకు సిద్ధంగా ఉండాలి

**బీసీల వ్యతిరేక పార్టీలు**

**బీజేపీ,బిఆర్ఎస్‌లె**

**అడ్డుకుంటు వ్యవహరించడం**

**బాధాకరం**

**కష్టకాలంలో నాతో నడిచిన మీకు**

**రుణపడి ఉంటా**

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజా**

**ప్రభుత్వం అందించే పథకాలు**

**ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**కొంత మంది దుష్టశక్తులు పని కట్టుకుని**

**సోషల్ మీడియాలో దుష్ప్రచారం**



**మేడారం ప్రభాతవార్త అక్టోబర్ 12**

మేము పని చేస్తాం చేసిన పనులను సోషల్ మీడియాలో ప్రజలకు చేరవేస్తాం ఈ రోజు ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను మంత్రిసీతక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తో దర్శించుకొని మొక్కులు సమర్పించారుఅనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ బిజెపి పార్టీలో పని కట్టుకొని విమర్శలు చేస్తోందని దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలు, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు చేదోడు వాదోడుగా నిలబడుతుందన్నారు సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శమని అన్నారు మహిళా ప్రగతి అంటేనే సమాజ ప్రగతి అన్న మహనీయుడు అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రతి మహిళా సంఘానికి వడ్డీలేని రుణాన్ని ఇచ్చి.. ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి సీతక్క అన్నారు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు .ముఖ్యమంత్రి రేవంతరెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తుంన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతును రాజును చేయాలన్న లక్ష ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. నేను మంత్రి అయిన నాటి నుండి ఇప్పటి వరకు ములుగు నియోజక వర్గం లో సుమారు 30 కోట్ల సీడీఎఫ్ నిధులతో దళిత గిరిజన వాడల్లో సిసి రోడ్స్ డ్రైనేజీలు కల్వర్టు లు మంజూరు చెయ్యడం జరిగిందన్నారు. అదే విధంగా ములుగు నూతన బస్ స్టాండ్ ఏటూరు నాగారం లో బస్ డిపో కు నిధులు 80 కోట్ల రూపాయలతో టూరిజం డెవలప్మెంట్ పంచాయితీ రాజ్ శాఖ నుండి బిటి రోడ్లకు సుమారుగా 310 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని ఇలా అనేక రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అనినాయకులకు కార్యకర్తలకు మధ్యలో విభేదాలుంటే నా దృష్టికి తీసుకురావాలిని సీతక్క అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్యలో ఉండాలి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మధ్యలోకి తీసుకెళ్లాలి మండల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండాలి గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి కానీ ఎక్కడా మాట్లాడకూడదు పార్టీ కోసం పనిచేసిన వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీట్ చేయడం కోసం అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలి పార్టీ కోసం కష్టపడే వారికే స్థానిక సంస్థలలో టికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు..

**రాష్టాన్ని అధోగతి చేసిన బిఆర్ఎస్ :** రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. భూమి లేని రైతు కూలీలను అధ్వానంగా చూశారని, రూ.కోట్లు ఉన్న ఆసాములకు మాత్రం రైతు బంధు సాయం ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల అభ్యున్నతికి దృష్టిలో పెట్టుకుని కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేస్తోందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తుండటంతో బీఆర్ఎస్ నేతలకు కడుపు మంటగా ఉన్నట్లుందని మంత్రి వర్యులు సీతక్క గారు అన్నారు.

**భారీగా తరలివచ్చి కాంగ్రెసు నాయకులు, కార్యకర్తలు:**ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు ,తాడ్వాయి మండల అద్యక్షులు బొల్లుదేవేందర్ ,ముజాపర్ ,ముంద్రాతిరాజశ్రీ ,పాకసాంబయ్య ,పులిసంపత్ పీరిలవెంకన్న, బత్తినిరాజ్, ఇంకామండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు యూత్ మరియు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

